విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 09 సెప్టెంబరు 2025 8 పేజీలు

రైతులకు ఎరువులు సరఫరా చేయాలి

సీపీఐ, రైతు సంఘం నేతల డిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : రైతులకు ఇబ్బందులు రాకుండా ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన రసాయన ఎరువులను, యూరియా వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లను సకాలంలో పంపిణీ చేయాలని, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది విత్తనాలు వేసే సమయానికి ఎరువుల కొరత ఏర్పడడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగానే అవసరమైన పరిమాణంలో ఎరువులను రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో రైతులు నల్లబజారుకు బలవుతున్నారని విమర్శించారు. రైతు అవసరాలు, సాగు ప్రాంతాల దృష్ట్యా ఎరువుల కోటాను సమయానుకూలంగా కేటాయించాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్

మిగతా 2 లో ...

ఆపరేషన్ బుడమేరు

అమలు చేయాలి

-16న విజయవాడలో ధర్నా

-బుడమేరు నివారణకు నిధులు కేటాయించాలి

-సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర -విజయవాడ: సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. పార్టీ విజయవాడ నగర సమితి కార్యవర్గ సమావేశం నాయకులు ఎడ్ల కృష్ణ కిషోర్ అధ్యక్షతన దాసరి భవన్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ లో బుడమేరు వరద బీభత్సాన్ని ప్రజలు ఇంకా మరువలేదు ఆనాడు సీఎం నారా చంద్రబాబునాయుడు 10 రోజులు 32 డివిజన్లు వరదముంపుకుగురైన విజయవాడ నగరంలో ఉండి స్వయంగా పర్యవేక్షించి ఆపరేషన్ బుడమేరుని అమలు చేస్తామని ప్రకటించారు సంవత్సర కాలం గడిచిన ఈనాటి వరకు కార్యరూపం దాల్చలేదు సెంటీమీటర్ వర్షం కురిసిన ప్రజలు భయభ్రాంతులవుతున్న పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తున్నాము ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు విజయవాడ నగం సమస్యను చాలా చిన్న

మిగతా 2 లో ...

జిల్లాలో యూరియా కొరత లేదు

-అత్యంత పారదర్శకంగా ఎరువుల సరఫరా

-వదంతులు నమ్మొద్దు.. కంట్రోల్ రూమ్‌తో వాస్తవ సమాచారం పొందొచ్చు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ: జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని. అత్యంత పారదర్శకంగా, ప్రణాళిక ప్రకారం అన్నదాతలకు అండగా నిలబడుతూ అవసరానికి తగ్గట్లు ఎరువులు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం ఆయన కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ తమ సమీపంలోని సొసైటీలో అందుబాటులో ఉన్న ఎరువులు, వచ్చే వారం రోజుల్లో కొత్తగా వచ్చే ఎరువులు, పంట దశను బట్టి ఎరువుల మోతాదు తదితర అంశాలతో పాటు నానో యూరియా ప్రయోజనాలను

మిగతా 2 లో ...

టూరిజం కంటే ... వ్యవసాయ రంగం గొప్పది

రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి : జంగాల



విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. రైతు సంఘం (ఏఐకేఎస్) సిపిఐ పిలుపులో భాగంగా సోమవారం తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియాని సకాలంలో అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరతకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువులు కొరత ఎక్కువై రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్పడం సరైంది కాదని, రైతుల వద్దకు వచ్చి యూరియా కొరత ఉందో లేదో చూడాలని అన్నారు. ప్రభుత్వం ప్రతినిధి బృందాన్ని ఆయా జిల్లాలకు పంపించి సమస్య ఉందో లేదో తెలుసుకోవాలని, రైతు లేనిదే రాజ్యం లేదని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చెప్పిందని, కానీ ఆచరణలో విత్తనాలు కల్తీ, ఎరువుల కల్తీ, దళారుల చేతుల మోసపోవటం వంటివి జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియా ధరలు పెంచి బ్లాక్‌లో అమ్ముకుంటూ ఇతర ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని, దుర్మార్గ పద్ధతులలో అనేక రకాల సొసైటీలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. టూరిజం కంటే వ్యవసాయ రంగం గొప్పదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించాలన్నారు. రైతు కన్నీరు పెట్టడం మంచిది కాదని హితవుపలికారు. రాయలసీమలో ఉల్లి రైతుల ఆత్మహత్యల పరంపర

మిగతా 2 లో ...

రైతులను యూరియా కష్టాల నుండి కాపాడండి

రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక తహశీల్దారు ఆఫీసు వద్ద రైతు సంఘం వినుకొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సోమవారం యూరియా కొరతపై నియోజకవర్గ కార్యదర్శి వెనిగండ్ల బాలాజీ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ. పల్నాడు జిల్లాలో యూరియా కొరత ఉందని, రైతులు షాపుల వద్దకు వెళ్లి యూరియా కావాలని అడిగితే స్టాక్ లేదని ఎరువులు కొట్ల వారు

మిగతా 2 లో ...

కట్టకోసం తిప్పలు... క్యూలైన్లో చెప్పులు

యురియా కోసం రైతుకు తప్పని అగచాట్లు

గంటల తరబడి యూరియా కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-గంపలగూడెం/ఏ కొండూరు : యూరియా వచ్చింది అని తెలిస్తే చాలు తెల్లవారుజాము నుంచే రైతులు సహకార సొసైటీలకు మరియు గ్రోమోర్ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తిరువూరు నియజకవర్గం నాలుగు మండలాలు అయిన తిరువూరు గంపలగూడెం ఏ కొండూరు విస్సన్నపేట మండలాల్లో యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు రైతులు యురియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో నుంచొని నిరీక్షించవలసిన పరిస్థితులు కనబడుతున్నాయి ఖరీఫ్ సీజన్ ఆరంభం ముందు నియోజకవర్గంలో ఎంత మేర పంటలు సాగవుతున్నాయో అనే విషయాన్ని సరైన పద్ధతిలో ఒక నివేదిక వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చి ఉంటే ఎంత ఏరియా కొరత రైతులకు వచ్చేది కాదని రైతులు వాపోతున్నారు మొదటి విడత రెండవ విడత పొలాలకు యూరియాను నాన అవస్థలు పడి పొలాలకు యూరియాను చల్లమని రైతులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు మూడో విడత యురియా పంపిణీ జరుగుతున్న అది అరకొరగా జరుగుతుండటంతో నానా అవస్థలు పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు వాపోతున్నారు గంపలగూడెం మండలం గొల్లపూడి సహకార సంఘానికి సోమవారం 555 యూరియా కట్టలు

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ఎరువులు సరఫరా చేయాలి

చేశారు. ఏప్రిల్ నుండి జూలై వరకు రాష్ట్రంలో కేవలం 10 శాతం సాగు జరిగితే ఆ కాలంలో 32 శాతం యూరియా అమ్మకాలు జరిగాయన్నారు. నామమాత్రపు సాగు జరిగితే అమ్మకాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. అలాగే యూరియా పంపిణీపై కఠినమైన పర్యవేక్షణ అవసరమని, అక్రమ రవాణా, నిల్వలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేసిన తర్వాత పంటల పెరుగుదలలో ఎరువులు ముఖ్యపాత్ర పోషిస్తాయని, కానీ ప్రతి సీజన్లోనూ రసాయన ఎరువులు, యూరియా, డిఏపి వంటి ఎరువులు సకాలంలో రైతులకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాలకు సరఫరా చేయడంలో విఫలమవ్వడం వలన రైతులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని వారు అన్నారు. ఈ నిరసనలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, బత్తూరి మోహనరావు, పంతగాని మరియదాసు, కళ్ళం మోహన్‌రెడ్డి, షేక్.మదీనా బాబు, ఆళ్ల రామిరెడ్డి, జూట్రూ శంకర్రావు, చిన్ని సత్యనారాయణ, మహమ్మద్ బేగ్, ఆకురాతి శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, బాపనపల్లి శ్రీనివాసరావు, గంజి రామయ్య, చేబ్రోలు రంగా, రాజు, ఉడత శ్రీనివాసరావు, ఆర్దల వెంకట రామయ్య, సిపిఐ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలి

సమస్యగా పరిగణిస్తున్నారు గండ్లు పూచే కార్యక్రమం తప్పనిచ్చి ఈనాటి వరకు స్పష్టమైనటువంటి నిధులు కేటాయించకుండా ఆపరేషన్ ఎలా అమలు చేస్తారని చెప్పి ప్రశ్నిస్తున్నాము ఆక్రమణకు గురైన ప్రవాహ వేగానికి అవరోధంగా మారిన బుడమేరు పరివాహక ప్రాంతం లో ఆక్రమణలు తొలగించకుండా ఏలూరు కాలువ ఎనికేపాడు యూటీ ను అభివృద్ధి చేయకుండా 20 వేల క్యూసెక్కుల నీరు పోయే సామర్థ్యాన్ని పెంచకుండా పూడిక తీయకుండా వరద ముంపు నివారణ సాధ్యమా? అన్నారు. రాజకీయాలకతీతంగా ఆపరేషన్ బుడమేరును అమలు చేసి ప్రభుత్వం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రకటించిన విధంగా నిధులు కేటాయించి మూడు జిల్లాల ప్రజలను ప్రత్యేకించి విజయవాడ నగరాన్ని బుడమేరు ముంపు నుంచి కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వానిదే తక్షణమే ఆపరేషన్ అమలు చేయాలని కోరుతూ ఎన్టీఆర్ కృష్ణ, ఏలూరు జిల్లాల, విజయవాడ నగర సిపిఐ సమితులు ఆగస్టు 16వ తేదీన ధర్నా చౌక్ లో జరిగే నిరసన ధర్నాన్ని జయప్రదం చేయాల్సిందిగా బుడమేరు బాధితులకు ప్రజలకు సిపిఐ విజ్ఞప్తి చేస్తుంద్నారు. నగర పార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ 16వ తేదీన ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, బుడమేరు బాధితులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగరపార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టూరిజం కంటే వ్యవసాయ రంగం గొప్పది

కొనసాగుతున్నాయని, వెంటనే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చాలని, అలాగే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియాను ఎరువులను అందించడంలో విఫలం చెందాయని విమర్శించారు. తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, దళారులు బ్లాక్ మార్కెట్లో ఎరువులను అమ్ముకుంటున్నారని విమర్శించారు. తక్షణమే రైతులకు ఎరువులను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ రైతులకు ఎరువులను సకాలంలో అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. అనంతరం తాడేపల్లి తహసిల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గుంటక సాంబిరెడ్డి, రైతు నాయకులు పెద్దిశెట్టి వీరాస్వామి, సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, శ్యామ్, బాషా, అలీ, రాజు, దొంత కోటేశ్వరరావు, ప్రసాద్, చిన్న, కూరపాటి సింగయ్య, మన్నవ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

కూడా ఇంటింటికీ వెళ్లి అధికారులు, సిబ్బంది వివరించినట్లు తెలిపారు. గతేడాది ఖరీఫ్‌తో పోల్చితే ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని, దీనికి తగ్గట్లు యూరియాకు కూడా డిమాండ్ పెరిగిందని, ఇటీవల వర్షాలు కూడా బాగా పడటం వల్ల ఒక్కసారిగా డిమాండ్ అధికమైందని వివరించారు. ఎరువులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), పీఏసీఎస్‌లను సంప్రదించాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) నంబరులో సంప్రదించాలన్నారు. ఒకవేళ ఎరువులు మార్గమధ్యంలో ఉంటే టోకెన్లు ఇచ్చి.. ఎరువులు చేరుకోగానే అందించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.

రైతుకు అవసరమైన మేరకు యూరియా అందించాలి

హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులు అవసరమైన మేరకు యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ డి. వనజాక్షికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన మేర యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ఎకరానికి ఒక యూరియా కట్ట అవసరమైన నేపథ్యంలో తగిన మేరా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూరియా కొరత లేదని అధికారులు నాయకులు ప్రకటనలు చేస్తున్నారు గాని, రైతుకు సరిపడా యూరియ అందించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అన్ని పిఎసిఎస్ ల ద్వారా రైతుకు అవసరమైన మేర యూరియాను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి, గుత్తికొండ రామారావు, రైతు సంఘం అధ్యక్షులు వేమూరి రత్నగిరి రావు, రైతు నాయకులు మల్లు పెద్ది బోసు, మాలెంపాటి కోటేశ్వరరావు, దాసరి గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు నక్కా శ్రీనివాసరావు, కొడాలి నాగమల్లి, టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను యూరియా కష్టాల నుండి కాపాడండి

చెప్పడం జరుగుతుంది. ముఖ్యంగా వినుకొండ ప్రాంతంలో యూరియా కొరత బాగా ఉందని రైతులు చెప్తున్నారన్నారు. వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి జోక్యం చేసుకుని యూరియాని అందరికీ అందే విధంగా చూడాలని, లేనిచో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల చే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడి చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినుకొండ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వెనిగండ్ల బాలాజీ, కాకర్ల కొండలు, రైతు నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ముట్లూరి బాలస్వామి, తోట నరసింహారావు, వెంకటరత్నం, మల్లయ్య, సుబ్బరాయుడు, లక్ష్మి, మల్లేశ్వరి, రమణ, చిన్న, పెద్దారావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, కొండలరావు, నాగేశ్వరరావు, భాష, చెన్నకేశవులు, దాదా తాతయ్య, నాయకులు పాల్గొన్నారు.

కట్ట కోసం తిప్పలు... క్యూలైన్లో చెప్పులు

రాగా ఉదయం 5 గంటల నుండి రైతులు యూరియా కోసం వచ్చి గంటల తరబడి క్యూ లైన్ లో నుంచో లేక చెప్పులను క్యూ లైన్ లో ఉంచారు గుళ్ళపూడి యూరియా వచ్చింది అనే సమాచారంతో వందలాదిమంది రైతులు సొసైటీ వద్దకు చేరుకోవడంతో కొంతమేర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తున్నాయి అలానే ఆరుగాలం కష్టించి పండించే పంటలకు మద్దతు ధర లేకపోగా వ్యవసాయానికి అవసరమయ్యే యూరియాను ప్రభుత్వం సకాలంలో అందించే పరిస్థితులు ఉండటం లేదని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు ఒకపక్క పంటలపై పడకుండా కోతులు కాపలా మరో పక్క సొసైటీల వద్ద యురియా కోసం నిరీక్షణ తో తలలు బొప్పి కడుతున్నాయని అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నానో యురియా నానో డిఏపి పై మాత్రం రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ : నగరంలో ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి ఆధ్వర్యంలో తమ సమస్యలపై నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. సోమవారం ధర్నా చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ప్రతి డీఎస్సీలో ఫిజికల్ ఎపీపియన్సీ టెస్ట్ నిర్వహించాలన్నారు. పిజికల్ ఎడ్యుకేషన్‌లో బోగస్ సర్టిఫికెట్స్ పైరీ వెరిఫికేషన్ జరపాలన్నారు. ప్రతి డీఎస్సీలో ఏటికల్ ఎఫిషియన్సీ టెస్ట్ నిర్వహించాలన్నారు. ఉద్యోగాలు చేస్తూ ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తెచ్చుకున్న వాళ్ళ సర్టిపికెట్ల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ కోర్స్ ను రెగ్యులర్ ట్రైనింగ్ కోర్సుగా చేయాలి బయోమెట్రిక్ తీసుకొని రావాలన్నారు.

వక్కలగడ్డ, పురిటిగడ్డలో యూరియా పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డ, వక్కలగడ్డ సొసైటీల పరిధిలోని రైతులకు సోమవారం యూరియాను పంపిణీ చేశారు. పురిటిగడ్డ సొసైటీకి 14.828 టన్నుల (333 బస్తాలు) యూరియా రాగా ఉదయం పంపిణీ చేపట్టారు. వక్కలగడ్డకు 20.025 టన్నుల యూరియా (445 బస్తాలు) రాగా మధ్యాహ్నం నుంచీ పంపిణీ చేపట్టారు. యూరియా పంపిణీ చేయనున్నట్లు రైతులకు సమాచారం ఇవ్వటంతో సొసైటీల వద్దకు పెద్దఎత్తున రైతులు చేరుకున్నారు. అరకొరగా యూరియా అందిస్తే తమ అవసరాలు ఎలా తీరతీయంటూ ప్రశ్నించగా, మరోమారు యూరియా వస్తుందని పంపిణీ చేసా బిమని వారికి సర్దిచెప్పారు. వక్కలగడ్డలో సొసైటీ ఛైర్పర్సన్ మల్లు పెద్ది దుర్గామహేష్ (నాని), ఏవో మురళీకృష్ణలు యూరియా పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో పుట్టి వెంకటేష్బాబు, టీడీపీ నేతలు పరిశె మౌళి, పోతుమర్తి శ్రీధర్, పాలడుగు పిచ్చేశ్వరరావు, కుంపటి కృపారావు, మట్టా వంశీ తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి ఎస్ఐ పిఎస్ వి.సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లో బందోబస్తు చేపట్టారు. వక్కలగడ్డలో యూరియా పంపిణీని వ్యవసాయశాఖ ఏడీఏ ఎస్. శ్యామల పరిశీలించారు.

సాంస్కృతిక వారసత్వం లేపాక్షి ధ్యేయం: హరి ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ : గాంధీ శిల్ప్ బజార్, లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీలు మా శిల్పకారుల ప్రతిభను గౌరవించే వేదికలు, ఇవి సృజనాత్మకతకు ప్రోత్సాహం ఇచ్చి, మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్నాయి అని లేపాక్షి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఏపీహెచ్‌డీసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలు శిల్పకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారికి గుర్తింపు, మార్కెట్ అవకాశాలు, ఆర్థిక బలాన్ని అందజేస్తాయని అన్నారు. స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొని కళాకారులకు అభినందనలు తెలిపారు.

కేడీసీసీబీలో శిక్షణ తరగతులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కేడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెడన. అవనిగడ్డ, మచిలీపట్నం అధ్యక్షులతో శిక్షణ తరగతులను మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘురాం మాట్లాడుతూ సభ్యులు, రైతులు, గ్రామస్థులు నమ్మకంతో పిఏసిఎస్ అధ్యక్షులు వ్యవహరించాలని, మన మీద నమ్మకంతో రైతులు పెట్టుబడులు పెడుతున్నారని, ప్రతి రూపాయి డిపాజిట్‌కి పిఏసిఎస్ సంపూర్ణ భద్రత కల్పిస్తుందని స్పష్టంగా తెలిపారు. డిపాజిటర్ల ఆస్తి పట్ల ఎటువంటి సందేహం అవసరం లేదని హామీ ఇచ్చారు. పిఏసిఎస్ అందిస్తున్న వడ్డీరేట్లు రైతులకు, డిపాజిటర్లకు లాభదాయకంగా ఉండేలా నిర్ణయించబడ్డాయన్నారు. ప్రజల కష్టార్జిత డబ్బును కాపాడుతామని, పిఏసిఎస్ అధ్యక్షులు అడిగిన ప్రతి ప్రశ్నకు చైర్మన్ నెట్టెం శ్రీ రగురాం ప్రత్యక్షంగా సమాధానం ఇచ్చారు. భవిష్యత్తులో మరింత సమగ్ర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గౌరవ 6వ అదనపు ఫ్యామిలీ జడ్జ్ చెన్నై వారి కోర్టులో

H.M.O.P. 451/2025

రమేష్ బాబు, S/o. కొండయ్య
హిందూ, వయసు 50 సంవత్సరములు
పలని ఆండవార్ కోయిల్ వీధి
అయినవరం, చెన్నై 600023. - పిటిషనర్
మరియు
Mrs. మంజుల, W/o. రమేష్ బాబు
హిందూ, వయసు 44 సంవత్సరములు
బ్లాక్ నెంబర్ 69, ఓల్డ్ మసీదు రోడ్
అజిత్ సింగ్ నగర్, విజయవాడ 520015
- రెస్పాండెంట్

టు:
Mrs. మంజుల, W/o. రమేష్ బాబు, హిందూ, వయసు 44 సంవత్సరములు, బ్లాక్ నెంబర్ 69, ఓల్డ్ మసీదు రోడ్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ 520015

పైన తెలిపిన పిటిషనరు మీపై క్రుయాల్టీ గ్రౌండ్ క్రింద విడాకుల కొరకై 6వ అదనపు ఫ్యామిలీ జడ్జి కోర్టు చెన్నైలో దావా No.H.M.OP.451/2025 దాఖలు చేసి ఉన్నారు అందులో మీరు 22-9-2025న గౌరవ కోర్టు వారి ముందు కావలసి ఉన్నది అందువలన గౌరవ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ నిమిత్తం ఆర్డరు వేసి ఉన్నారు.

కావున మీరు ఈ నోటీసును అందుకొని గౌరవ అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జి చెన్నై వారి ముందు తప్పక 22-9-2025న 10:00లకు హాజరు కావలసి ఉన్నది అట్లు హాజరుకాని ఎడల మీ పరోక్షమున కేసును విచారించి తీర్మానించబడును.

రమేష్ బాబు, పార్టీ ఇన్ పర్సన్

పురపాలక సంఘ కార్యాలయము, గుడివాడ

ఆర్.ఓ.సి.నెం.1852/2025/ఎఫ్2 తేది 08-09-2025

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం-1965లోని సెక్షన్లు 260, 263, 264, 265, 275, 288, 289, 301, 307, 308, 322 మరియు 330 అనుసరించి 4వ షెడ్యూలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య చట్టము సెక్షన్లు 101 నుండి 103 వరకు మరియు ప్లేసెస్ ఆఫ్ పబ్లిక్ రిసార్ట్ చట్టము (మద్రాసు చట్టము) 1918 ననుసరించి ప్రకారం ప్రస్తుత ఉన్న డి&ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులు పెంపుదల చేయుట కొరకు మరియు కొత్త ట్రేడ్స్ అదనముగా చేర్చి అభ్యంతరాలు స్వీకరణ కొరకు డ్రాఫ్టు నోటిఫికేషన్ జారీ చేయుటకుగాను నెం.148, తేది 06-09-2025 ప్రకారము కౌన్సిల్ వారి తీర్మానము తీసుకొనుట జరిగినది.

సదరు పెంపుదల రేట్లు ది.01-04-2026 నుండి అమలులోనికి వచ్చుచున్నందున, ఏ విధమైన ఆక్షేపణలుగాని లేక సలహాలుగాని వున్న యెడల, ఈ ప్రకటన తేది నుండి 15 దినములలోగా పురపాలక సంఘ కార్యాలయమునకు అందజేయవలసినదిగా తెలియపరచడమైనది.

కమీషనరు, గుడివాడ పురపాలక సంఘం.

బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును తక్షణమే అములు చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిన బోర్డు పునర్నిర్మించకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వెల్ఫేర్ బోర్డును నిర్మించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా కొండ మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడి ఈ 14 నెలల అయినప్పటికి కార్మికులకు వెల్ఫేర్ బోర్డును పునర్నిర్మించాలన్నారు. ఈనెల 15న విజయవాడ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ. పట్టణ అధ్యక్షులు ఓలేటి సీతారామయ్య. వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బండి శీను. మూడేడ్ల నారాయణ. రాము తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల వ్యవసాయ శాఖ పర్యవేక్షణ లో సోమవారం 75 టన్నుల యూరియా పంపిణీ ప్రైవేట్ దుకాణాలలో ప్రశాంతంగా జరిగింది. కోసూరులో 15 టన్నులు, కూచిపూడిలోనిమూడు దుకాణాలలో 35 టన్నులు, నిడుమోలులో 21 టన్నుల బిరియాని ఏవో బి సురేష్ బాబు నాయక్ పర్యవేక్షణలో, ఆయా ప్రాంతాల గ్రామ వ్యవసాయ సహాయకుల సహకారంతో విక్రయాలు నిర్వహించారు. రైతులు యూరియా కోసం గుమికూడినా ప్రాధాన్యత క్రమంలో పంపిణీలు చేశారు.

పేద విద్యార్థికి చదువుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గన్నవరం : పుణ్యచారిటీస్ వృద్ధాశ్రమం చిన్నవుటపల్లిలో రోటరీ క్లబ్ గన్నవరం తరపున పుణ్య చారిటీస్ సెక్రటరీ రొటేరియన్ జాస్తి విజయ భూషణ కుమార్(బుజ్జి) 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థి చదువు నిమిత్తం రూ.10 వేలు చెక్కు రూపంలో తల్లి గారైన చెరుకూరి నాగలక్ష్మికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ జీ వీ రవిబాబు, సీనియర్ రొటేరియన్స్ నర్రా సీతారామారావు, గన్నే వెంకట్రావు, తులసి మోహన్,మరియు సురేష్ బాబు, పాల్గొన్నారు.

గణేష్ ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణ కన్నుమూత

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లిలో ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్ శ్రీగణేష్ ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణ(62) సోమవారం ఉదయం గుండెపోటు తో కన్నుమూశారు. రాధాకృష్ణ తండ్రి ఆదిశేషయ్య ఆరేడు దశాబ్దాల క్రితమే చల్లపల్లిలో ప్రింటింగ్ ప్రెస్సు ప్రారంభించగా, తండ్రి తదనంతరం సుదీర్ఘ కాలంగా రాధాకృష్ణ ప్రెస్ నడుపుతున్నారు. నాయీబ్రాహ్మణ సంఘ నేతగా, ప్రముఖునిగా చల్లపల్లి మండలంలో ఆయన అందరికీ చిరపరి చితులు. రాధాకృష్ణకు కుమారుడు ఉన్నారు. ప్రధాన సెం టరులోని ప్రెస్ వద్ద భౌతికకాయాన్ని ఉంచారు. రాధాకృష్ణ మృతిపట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ప్రముఖులు గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, కస్తూరి ప్రసాద్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

రాళ్లదాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర -కంచికచర్ల : పరిటాలలో శనివారం వినాయక చవితి ఊరేగింపులో భక్తులపై రాళ్ళ దాడిని నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యం లో సోమవారం జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై హిందువులు బైఠాయించారు. వేలాది వాహనాలు జాతీయ రహదారిపై నిలిచిపో యాయి. డిసిపి రామకృష్ణ, ఏసిపి తిలక్ తదితర ఉన్నతాధికారులు నిరసన వ్యక్తం చేస్తున్న వారితో పలు తపాలుగా సంప్రదించారు. దాడి చేసి, అరెస్టు అయి, విడుదల చేసిన వారిని అరెస్టు చేస్తామని హామీ ఇవ్వటంతో హిందువులు ఆందోళన విరమించారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్లియర్ అయింది.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి జిల్లా కేంద్రానికి కేటాయించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ఇటీవల నియమించిన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకాల్లో కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు చెందిన పి.వి ఫణికుమార్‌కు సిఫారసు చేస్తూ మంత్రి కొల్లు రవీంద్ర ఇచ్చినా అమలు చేయకపోవడంపై ఆ సామాజిక వర్గీయులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తున్నారని పామర్రు నియోజకవర్గ బ్రాహ్మణ (టిడిపి) సంఘం అధ్యక్షులు, కూచిపూడి గ్రామ తెలుగుదేశం కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ (పెదబాబు) ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డైరెక్టర్ పదవి నాకు వద్దంటున్న కృష్ణాజిల్లాలో వ్యక్తికి కేటాయించటం సబబాఅని ప్రశ్నించారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షుడు ఈ విషయాలను పరిగణ లోకి తీసుకొని పదవిని ఆశి స్తున్న వ్యక్తికి ఇచ్చి డైరెక్టర్ పదవి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకు వెళతామని గోపాలకృష్ణ తెలిపారు.

అగ్ని బాధిత కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర-పెడన : పెడన బ్రహ్మపురంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మచిలీపట్నం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం వితరణ కార్యక్రమం జరిగింది. 22వ వార్డు పెడన బ్రహ్మపురం చెందిన తాడిశెట్టి సత్యనారాయణ (55,) చెందిన నివాసగృహం మరియు బడ్డీకొట్టు గ్యాస్ బండ లీకేజీ తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయినవి. మూడులక్షల పైగ ఆస్తినష్టం జరిగింది. ఈకార్యక్రమం లంకి ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు, బియ్యం, బట్టలు, 3000 రూపాయలు నగదును అందజేశారు.బాధితకుటుంబానికి ప్రభుత్వ పరంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని బాలాజీ అన్నారు. అగ్ని బాధితులకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని కూడా జిల్లా కలెక్టర్ ని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజిబాబు, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-పెదపారుపూడి : మహిళలు, బాలిక వయసు నుండే అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అందుకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జే. విమాదేవి సోమవారం అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తహసిల్దార్ బి. శీను నాయక్, డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్, ఎంఈఓ బొడ్డు శ్రీనివాస్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ అరుణకుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షహనాజ్, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయరావు, సీనియర్ అసిస్టెంట్ షేక్ బేగం తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు దారి పరిశీలన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు పెద్దగూడెం నకు చెందిన ఎస్ సి స్మశాన వాటిక దారి మార్గమును నిర్మించేందుకు స్థలాన్ని తహసిల్దార్ శ్రీను నాయక్ సోమవారం గ్రామ పెద్దలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్, విఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు గల్లంతు

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో పామాయిల్ తోట సమీపంలో ఈతకు నలుగురు వ్యక్తులు వెళ్లగా వారిలో ఇద్దరు గల్లంతయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీస్ వారు సంఘటనా స్థలానికి చేరుకొని రెవెన్యూ సిబ్బందితో కలసి గజఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మొగులూరు గ్రామానికి చెందిన షేక్ కుదూస్ తండ్రి పేరు అబ్దుల్ షఫీ (24) మృత దేహం దొరకగా అదే గ్రామానికి చెందిన షేక్ షారుక్ తండ్రి పేరు హర్షద్ (19) దొరకలేదు.

నేడు ప్రజాప్రతినిధులకి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు కార్యదర్శులకు తదితర అధికారులు అందరికీ ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సీతారామరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ (పాయ్-2)పై ఒకరోజు శిక్షణ తరగతుల ఉంటుందని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు బ్యాచ్ లు గా శిక్షణ నడుస్తుందని తెలిపారు.

జిల్లాస్థాయి 119 అర్జీలు స్వీకరణ : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి కేటాయించాలన్నారు.

వీఎంసీ పీజీఆర్ఎస్‌లో 7 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతివారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 7 ఫిర్యాదులు వచ్చినట్లు వీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించినవి 3 ఫిర్యాదులు, ఇంజినీరింగ్-2, రెవెన్యూ-1,ఎస్టేట్-1 మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బీవీఎస్.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చోరగుడి రెండు ఆలయాల్లో చోరీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: చోరగుడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మరియు రాజరాజ నరేంద్ర స్వామి ఆలయాల్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. శివాలయములోని పార్వతీ దేవి సూత్రాలు మరియు వేణుగోపాలస్వామి ఆలయంలో అమ్మవార్ల సూత్రాలు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్ పరిశీలించిందని వేలిముద్రలు సేకరిస్తున్నామని పామర్రు సీఐ సుభాకర్ ఆధ్వర్యంలో, ఎస్సై శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోస్తా జాతీయ రహదారి ఉద్యమ నేత కోదండరామయ్య మృతి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : కోస్తా జాతీయ రహదారి ఉద్యమ నేత కొక్కిలగడ్డ కోదండరామయ్య (88) గతవారం మచిలీపట్నంలో మృతి చెందారు. సోమవారం పల్లెపాలెంలో సీనియర్ పాత్రికేయులు అద్దంకి కంచి వరదరాజు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కోదండరామయ్య మృతికి సంతాపం తెలిపారు. కోదండ రామయ్య జాతీయ రహదారి కోసం చేసిన ఉద్యమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1970 సంవత్సరం నుండి ఆయన కోస్తా జాతీయ రహదారి, కోస్తా రైల్వే లింకు లైన్ కోసం అనేకసార్లు ఉద్యమాలు చేసినట్లు గుర్తు చేసుకున్నారు. మచిలీపట్నం కేంద్రంగా జరిగిన కోస్తా జాతీయ రహదారి ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ ఉద్యమ ఫలితంగానే ప్రస్తుతం కోస్తా వెంబడి 216 జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. అలాగే కాకినాడ నుండి అమలాపురం, నరసాపురం, బంటుమిల్లి, మచిలీపట్నం, రేపల్లె మీదగా లింకు రైల్వే లైను నిర్మాణం కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ కూడా అంచనాల దశలో ఉన్న విషయం పాఠకులకు తెలిసిందే. ఆయన మృతికి పక్షులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర-పెడన: మురికి నీటి సమస్యపై రైల్వే వారు చేపడుతున్న అండర్ ప్రాసెస్ వర్క్ ను మురికి నీటికి పరిష్కారం చూపించి అండర్ ప్రాసెస్ చేపట్టమని పెడన పట్టణ 15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుర్షిద్ బేగం ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. డాక్టర్ సయ్యద్ అహ్మద్, ఆలీ అడ్వకేట్, రిజ్వాన్, రహీం, మహమ్మద్ ఆసిఫ్,మోడీ కొండ తదితరులు పాల్గొన్నారు

ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనపూడి శివరామయ్య పుట్టినరోజు వేడుకలను కూచిపూడి రోటరీ క్లబ్, మొవ్వ రెడ్ కలర్ సొసైటీలో సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పండగ వాతావరణంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే ఏఎంసీ చైర్మన్ దంపతులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రోటరీక్లబ్అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ హనుమకుమార్, భట్లపెనుమర్రిరామశేష సాయి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సర్పంచ్ దంపతులు కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి అమర బాలేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా అందజేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : రైతులకు ఎరువులు సక్రమంగా అందజేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్ మాట్లాడుతూ సకాలంలో రైతులకు ఈ ప్రభుత్వం ఎరువులు అందజేయడం లేదని, గత్యంతరం లేని పరిస్థితిలో రైతులు బయట ఎరువుల దుకాణాల్లో అధిక రేట్లకు కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని దీనివల్ల రైతులకు అధికంగా ఖర్చవుతుందని, రైతులపై భారంగా మారుతుంది కాబట్టి రైతులకు వెంటనే యూరియా సక్రమంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా కొరత లేకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అలాగే రైతులకు యూరియా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం కార్యాలయంలోని సూపర్డెంట్ పి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. దీనికి ఆయన స్పందిస్తూ మీరు వినతి పత్రాన్ని ఆర్డీఓ, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారని అన్నారు. వీఆర్వోల సమావేశంలో కూడా చర్చిస్తామని ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, నియోజవర్గ సహాయ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, తాడిపర్తి రామకృష్ణ, తురక లక్ష్మయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, తిరుమలశెట్టి పాండురంగారావు, లంకే మణి, మోక సునీత తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత నివారించండి

విశాలాంధ్ర-కూచిపూడి : యూరియా, డీ.ఏపీ లాంటి కాంప్లెక్స్ ఎరువులు అందక రైతుల పాడుతున్న అవస్థలను ప్రభుత్వం పరిశీలించి అధికంగా యూరియాను సరఫరాచేయాలని అధికారులను సీపీఐ నేతలు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రమైన మొవ్వ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం సీపీఐ పామర్రు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ తరఫున జూనియర్ అసిస్టెంట్ సుమంత్‌కు వినతిపత్రం అందజేశారు. పంటసాగుకు యూరియా అంతకు రైతులు దిగాలుపడుతున్నారనిప్రైవేట్ షాపుల్లో సైతం అధిక రేట్లకు విక్రయిస్తున్న యూరియాను నియంత్రించి ఎమ్మార్పీ రేటుకే ఇప్పించాలని సూచించారు. సొసైటీల ద్వారా రైతులకు యూరియాఇప్పించడానికి ప్రభుత్వం పరిశీలించి అధికారుల ద్వారా పంపిణీ చేయించేందుకు నడుం బిగించాలని పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కోదాటి నారాయణరావు, పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, సభ్యుడు ప్రాజర్లమెహర్.ఆలి తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా రైతుకు సరిపడా యూరియా అందించాలని సోమవారం సీపీఐ తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. రైతులు యూరియా, డీఏపీ వంటి ఎరువు అందక గగ్గోలు పెడుతున్నారని, రైతుల సమస్యల పరిష్కారంలో కూటమి సర్కారు నిర్లక్ష్యం చూపుతుంది. యూరియాతోపాటు రైతుకి అవసరమైన ఎరువులు అందించకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బందికి గురి చేస్తోంది. తక్షణం యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచి అవసరమైన యూరియాను వేగంగా అందించాలని రైతులు కోరారు. యూరియా బస్తా రూ.260 ఉండగా అదనంగా వ్యాపారస్తులు రూ.200 వరకు వసూలు చేస్తున్నారు. పెరిగిన 60 శాతం కాంప్లెక్స్ ధరలు తగ్గించి, సొసైటీల రైతుల భరోసా కేంద్రాల ద్వారా ఎంఆర్పి ధరలకు రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రాఫ్ ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తూ తిరువూరు తహశీల్దార్ ఎం. ఉదయభాస్కర్‌రావుకి వినతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సుభాని, అయినాల ముత్తయ్య, ఎస్‌కే హాసన్, బాణాల అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో యూరియా అందించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గంపలగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు సరిపడా యూరియా, డీఏపీ సకాలంలో అందించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందించాలని కోరుతూ ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. రైతులకు, కౌలు రైతులకు పట్టాదారుపాసుపుస్తకం లేకపోయిన పొలం సర్వేనెంబరు తీసుకొని దాని ఆధారంగా, ఆధార కార్డు చూసి ఎరువులు ఇవ్వాలని, జూలై, ఆగస్టు నెలలో రైతులకి ప్రభుత్వం మంజూరు చేయాల్సిన ఎరువులను సొసైటీల ద్వారా ప్రైవేట్ ఫర్టిలైజర్లతో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి షేక్.నాగుల్‌మీరా, మండల కార్యదర్శి గౌర్రాజు.రామకృష్ణ, దొబ్బల గోపయ్య, పెరుమాళ్ళపల్లి ప్రకాష్‌రావు, నల్లగట్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై నిరసన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: యూరియా కొరతను నివారించటంలో విఫలమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ ఇచ్చిన పిలుపు మేరకు విస్సన్నపేటలో సీపీఐ నాయకులు నిరసన చేపట్టారు. స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందాల్సిన స్థాయిలో యూరియాను సరఫరా చేయటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతి పంటకు యూరియా అవసరమై ఉండగా, దానిని సాగుదారులకు అందించటంలో ప్రభుత్వం ముందుజాగ్రత్తలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల సంక్షేమానికి పలు చర్యలు తీసుకుంటున్నామంటున్న ప్రభుత్వం యూరియా సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు వడిత్యా కేశవ, వేగి రమేష్, మండలకమిటీ సభ్యులు ఎన్.రాజేష్, పితాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో కొనసాగిస్తామని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎస్ ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కారేపు కార్తీక్ మాట్లాడుతూ మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పది మెడికల్ కళాశాలలను పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. పీపీపీ విధానం వైద్య కళాశాలల్లో అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమౌతుంది. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి 14 మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేసారని. అయితే రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలు ప్రారంభమైన విషయం తెలిసిందే అన్నారు .కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన సొంత మంగళగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో భాగంగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 107, 108 లను 100 రోజుల్లో రద్దు చేసి ప్రతి మెడికల్ కళాశాలను 100శాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి విధానాన్ని తీసుకువచ్చి ఈరోజు ఆ వైద్య కళాశాలలను కార్పొరేట్లకు అప్పజెప్తున్నారు. నగర అధ్యక్షులు ఎస్ రంజిత్ మాట్లాడుతూ ఈ విధానం వలన ఈ రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కార్తిక్, నగర కార్యదర్శి మరియు అధ్యక్షులు జగదీష్, రంజిత్, చాంద్, ఉపేంద్ర, శ్యామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన హసీమ్‌బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్‌బేగ్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా హసీమ్‌బేగ్‌ను అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులు కావటానికి సహకరించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపిన హాసీబ్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అర్హులైన మైనార్టీలందరికీ ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనుల నిర్వహణపై సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిని వారసత్వ సంపద గ్రామంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ అధికారులు పనులు పరిశీలించారు. వేదాంతం వారి ధర్మ చెరువులో ఏర్పాటుచేసిన నాట్యపుష్కరిణి, మ్యూజియం ఏర్పాటుపై నాట్యలెజెండ్ పద్మభూషణడాక్టర్ వెంపటి చినసత్యం స్మృతి సదన ప్రాంగణం, శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ రహదారి, ఇరువైపులా గోడలపై పెయింటింగ్స్, సుందరీకరణ పనులను పరిశీలించి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ కన్సల్టెంట్ సాహితి, టూరిజం శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులైన డి.ఈ టి.కుమార్, మేనేజర్ మణికంఠ, ఏఈ లక్ష్మి రంగయ్య విచ్చేయగా వారికి డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ కే పరమాత్మ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పి ఉమామహేశ్వరరావు (కూచిపూడి) ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు (నిడుమోలు) తెలుగుదేశం కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ సహకరించారు.

ఉపాధి కూలీ డబ్బులు జమచేయండి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఉపాధి హామీ పథకం పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి,గోశాలలు నిర్మాణ బిల్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బంటుమిల్లి మండల ఉపాధి హామీ పథకం కూలీలు సోమవారం బంటుమిల్లి ఇంచార్జ్ ఎంపీడీవో నీరజాక్షి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు లంకదాసు అజయ్ ఘోష్,మాజేటి శివ శ్రీనివాసరావు, వి రాంబాబు,వెంట్రపాటి రాంబాబు, తోట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నీటి సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలోని కేఆర్ మార్కెట్ ప్రాంతంలోని లోబ్రిడ్జి వద్ద ఉన్న 16 ఎంజీడీ మీమీ పీఎస్‌సీ పంపింగ్ మెయిన్ లైన్ మరమ్మతులతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఈనెల 9వ తేదీ సాయంత్రం నుంచి 10వ తేదీ ఉదయం వరకు తాత్కాలికంగా నీటిసరఫరా నిలిపివేస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్; హనుమాన్‌పేట, సత్యనారాయణపురం, దుర్గాపురం, గులాబీ తోట, మధురానగర్, శ్రీనగర్ కాలనీ, భాను నగర్, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, గవర్నర్‌పేట, అరండల్ పేట, సూర్యారావుపేట, కస్తూరి బాయి పేట, గిరిపురం, దుర్గా అగ్రహారం, సీతారామపురం, బాడవపేట, ఉడ్డుపేట, లబ్బీపేట, మల్లిఖార్జున పేట, కేదరేశ్వరిపేట, పూర్ణానందపేట, పెజ్జోనిపేట, లోటస్, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్, శాంతినగర్, ఉప్పరవాగు కొండ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని తెలిపారు. మరమ్మతులు పూర్తి అయిన వెంటనే 10వ తేదీ సాయంత్రం నుండి నీటి సరఫరా పునరుద్ధరిస్తారని ప్రజలు సహకరించాలని కోరారు.

అనుమతులపై అసత్య ప్రచారం తగదు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో హోల్ సేల్ కూరగాయల మార్కెట్ కోసం దరఖాస్తు చేయకుండానే నగరపాలక సంస్థ నుంచి అనుమతులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారం చేయడం సరికాదని, నిర్దేశిత విధానం ద్వారా మార్కెట్ ఏర్పాటు కోరుతూ అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వేగంగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్‌లో చట్ట ప్రకారం 25 ఏళ్ల కాల పరిమితి ముగిసిన 81 షాప్‌లకు ప్రభుత్వ నిబంధనలు మేరకు రోస్టర్ పాటిస్తూ బహిరంగ వేలం నిర్వహించామన్నారు. గతంలో మార్కెట్ షాప్‌ల నుండి ఏడాదికి జీఎంసికి రూ.81 లక్షలు ఆదాయం వచ్చేదని, ప్రస్తుతం వేలం ద్వారా రూ.6 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత షాప్‌లు ఖాళీ చేయాలని నోటీ సులు ఇవ్వగా కొందరు కోర్ట్‌లో కేసులు దాఖలు చేశారన్నారు. హైకోర్ట్ కూడా కమిషనర్‌తో చర్చిం చుకోవాలని, కమిషనర్ చట్ట ప్రకారం చర్యలు తీసు కోవాలని సూచించి కేసులను డిస్పోజ్ చేయడం జరిగిందన్నారు. కాని కొందరి ప్రోద్బ లంతో ఇప్పటి వరకు వ్యాపారాలు చేసిన వారు నిబంధన లకు విరుద్ధంగా, అనధికారికంగా జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌ని బ్లాక్ చేస్తూ, కనీసం ట్యాక్స్ కట్టని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో రైతు లను మధ్యపెట్టి కూరగాయల వ్యాపారం చేస్తున్నార న్నారు. వారితో పలు దఫాలు చర్చించి, అనధికారిక మార్కెట్ నిర్వహణ చట్ట వ్యతిరేకమని, దరఖాస్తు చేసుకుంటే వేగంగా ఇతర శాఖల నుండి కూడా అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినా కనీ సం దరఖాస్తు చేయకుండా జీఎంసి అనుమతులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారం చేయడం దురదృ ష్టకరమని అన్నారు. రైతులను మధ్యపెడుతూ, ప్రస్తుతం బహిరంగ వేలంలో షాప్స్ పొందిన వారిని ఇబ్బంది పెడుతూ, అనధికార, చట్ట వ్యతిరేక మార్కెట్ల ఏర్పాటు ఎందుకని, నిబంధనల మేరకు మార్కెట్ ఏర్పాటుకు కావాల్సిన విధానంలో దర ఖాస్తు చేసుకుంటే కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రజా ప్రతిని ధులు, మేయర్ అవకాశం మేరకు వేగంగా అను మతులు ఇవ్వాలని సూచించారని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అధికారులను తొలగించాలి : న్యాయవాది

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌కు చెందిన స్పిన్నింగ్ మిల్లుల బకాయిలను వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులను విధుల నుంచి తొలగించాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది షేక్ సుభాని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఒక నెల కరెంట్ బిల్లు చెల్లించకపోతే వెంటనే జరిమానా, విద్యుత్ సరఫరా నిలిపివేత, ఫ్యూజ్ తొలగించటం వంటి చర్యలు తీసుకుంటారని, కానీ ఒక ప్రజాప్రతినిధి అయిన మాజీ ఎమ్మెల్యే మిల్లుల విషయంలో ఇంత భారీ బకాయి ఉన్నప్పటికీ రెండు సంవత్సరాలపాటు అధికారులు ఏ చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యంలో అసమానత్వానికి నిదర్శనమని అన్నారు. ఫారం ఎ, ఫారం బి ఇచ్చినా రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం జారీ చేయవలసిన ఫారం సి మూడు నెలలు అయినా ఇప్పటివరకు జారీ కాలేదని అన్నారు. దీని వలన ప్రభుత్వానికి రూ.42 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లను వసూలు చేయడానికి ఫారం సి వెంటనే జారీ చేసి వసూళ్లు ప్రారంభించాలని కోరారు.

చిరస్మరణీయులు గరికపాటి రాజారావు

విశాలాంధ్ర-తెనాలి : కళ కళ కోసం కాదు ప్రజా చైతన్యం కోసమనే ధ్యేయంతో కళారూపాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్రజా నాట్యమండలి ద్వారా వేలాది ప్రదర్శనలిచ్చిన రంగ స్థల నటుడు, దర్శకుడు, సినీనిర్మాత డాక్టర్ గరికపాటి రాజారావు ప్రజల హృదయాలలో చిరస్మ రణీయులని వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, తెనాలి ఆధ్వ ర్యంలో సోమవారం అమర కళాకారుల సంస్మరణ సభలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఇస్కఫ్ నాయకురాలు జాతీయ హరికథ భాగవతారిణి బెజ్జంకి నాగమణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ రాజారావు జీవితం ఆధునిక నాటకరంగానికి ఔత్సాహిక నటీనటులకు ఆదర్శవంతమై నిలిచిందన్నారు. అధిక సంఖ్యాక ప్రజల్లో చైతన్యం కోసం నాటక కళారూపాలను రాష్ట్ర, రాష్ట్రేతరంగా విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. నాటక కళను సంగీత నృత్య గేయ రూపాలను జోడించి ప్రజా రంజకంగా ప్రదర్శించిన మహోన్నతులు మహామనీషి డాక్టర్ రాజారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ స్త్రీ పాత్రలను స్త్రీలే నటించాలని చెప్పి ఆచరించారన్నారు. జానపద కళాకారులను వెలుగులోకి తెచ్చారన్నారు. ప్రజానాట్యమండలిలో వేలాదిమంది యువకులు ఆయన స్ఫూర్తితో సభ్యులయ్యారని చెప్పారు. ప్రజా నాట్యమండలి నిషేధ కాలంలో మద్రాసు చేరి ఇష్టా కళాకారులతో పుట్టిల్లు సినిమా ద్వారా జమున, అల్లురామలింగయ్య, రమణారెడ్డి, పెరుమాళ్ళు, సంగీత దర్శకులు మోహన్ దాసు, చలపతిరావు, బి.గోపాలం లాంటి ఎందరినో సినిమాలకు పరిచయం చేశారన్నారు. రాజారావు నడిపిన కార్యక్రమాలు నాటికి నేటికి ఏనాటికి మరపురానివి అన్నారు. డాక్టర్ రాజారావు 1963 సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన మృతి చెందారని నేటి కళాకారులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కనపర్తి బెన్‌హర్, శ్రీదేవి, విజయ, లక్కరాజు లక్ష్మణరావు, సిపిఐ నాయకుడు బాలస్వామి తదితరులు మాట్లాడారు.

యూరియాను అందుబాటులో ఉంచాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : యూరియాను తక్షణమే రైతులకు అందుబాటులో ఉంచాలని సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని, యూరియా కొరత లేకుండా రైతులకు తక్కువ ధరలు అందించాలని ఆయన కోరారు. కౌలు రైతు సంఘ జిల్లా కార్యదర్శి పి.జగన్నాథం మాట్లాడుతూ యూరియా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలు అమ్ముతున్నారని, దీనిని అరికట్టాలని ఆయన కోరారు. అనంతరం తహసిల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు సహాయ కార్యదర్శి ఎస్.అంజిబాబు, మండల కార్యదర్శి ఎం.అంకమ్మరావు, కార్యవర్గ సభ్యులు మేడా తాతారావు, సిద్దిరవి గోపిరెడ్డి, నాగిరెడ్డి, పసుపులేటి వీరయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరువైద్యం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ, సార్డ్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో ఉన్న రామకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థినీలకు, సిబ్బందికి హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది.. ఎలా వ్యాపించదు..హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. తదితర వ్యాధులు, చికిత్స గురించి.. విద్యార్థినీలకు అవగా హన కల్పించారు. సార్డ్ ప్రాజెక్టు మేనేజర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ కె.కన్నారెడ్డి, కో-ఆర్డినేటర్ జి.సునీత, ఎంఐఎఫ్ఏ షరీఫ్, సీఎల్‌హెచ్ కుమారి, శ్రీలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉచిత వైద్యశిబిరాలు

విశాలాంధ్ర-తెనాలి : సుల్తానాబాద్, వద్దెరకాలనీలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి మొవ్వా ఏసుబాబు మాట్లాడుతూ వర్షాకాలం వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు వ్యాధులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారానే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆయా ప్రాంత ప్రజలకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ రక్షిత్ శార్దూల్ మాట్లాడుతూ ఆహారపదార్థాలపై ఈగలు పడకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఇంటి లోపల బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు శ్రీకంఠ ఉమాకాంత్, అందె బాలచంద్రమౌళి, సిబ్బంది మల్లేశ్వరరావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్లు టి.పద్మావతి, డి.విజయకుమారి, ఏఎన్ఎం వై.లత, గీత, వాణి, అర్బన్ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సదస్సు

విశాలాంధ్ర-తెనాలి : ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని, ప్రతిఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి అంధత్వ నివారణకు తమవంతు కృషి చేయాలని చెన్నైకు చెందిన డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ రాజీవ్ కుమార్ అన్నారు. స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో విజ్ఞానవేదిన నిర్వహణలో సోమవారం జరిగిన జాతీయ నేత్రదాన పక్షోత్సవ ముగింపు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి అధ్యక్షత వహించారు. రాజీవ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మనదేశంలో అంధత్వ పొందిన వారికి ప్రతి ఏడాది 13 లక్షల కార్నియాలు అవసరం కాగా లక్ష కార్నియాలు మాత్రమే సేకరిస్తున్నప్పటికీ పలు కారణాలవల్ల వాటి ద్వారా 50 వేల మందికి మాత్రమే చూపు తెప్పించగలుగుతున్నామని అన్నారు. అధ్యక్షత వహించిన మురళీకాంత్ మాట్లాడుతూ నేత్ర దానం అంటే కళ్ళను గుడ్లతో సహా పీకేస్తారనే అపోహలు ఉన్నాయని, కేవలం కార్నియా మాత్రమే సేకరించి చూపులేని వారి కళ్ళకు అమరుస్తారని అన్నారు. ధన్వంతరీ సంస్థకు చెందిన డాక్టర్ పి. భాస్కరరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి చనిపోయిన సమయం నుంచి 6 నుంచి 12 గంటలలోపు నేత్రదానం చేయడానికి సంసిద్ధతను ఫోన్ ద్వారా తెలియజేస్తే అంధత్వం గల వారికి ఉచితంగా అమర్చే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో విజ్ఞానవేదిన ప్రధాన కార్యదర్శి కె. పుల్లారావు, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ మేనేజర్ ఆర్. పవన్‌కుమార్, కంటి చూపు కోల్పోయి డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ ద్వారా కార్నియా అమర్చడం ద్వారా ఉచితంగా కంటి చూపు పొందిన తెనాలికి చెందిన ఎం.శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. పాఠశాలకు చెందిన బాలబాలికలకు ఉచితంగా నేత్ర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా విని కంటి సమస్యలకు సంబంధించిన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పిన బాలబాలికలకు అప్పటికప్పుడు బహుమతులు అందించారు.

సమతుల ఆహారం.. వ్యాయామంతోనే ఎముకలు ఆరోగ్యం

ఆర్థోపెడిక్ వైద్యులు కొల్లి జయ కిషన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమతుల ఆహారం, వ్యాయామాలతోనే ఎముకల ఆరోగ్యాన్ని.. సాంద్రతను కాపాడుకోగలమని కిమ్స్ శిఖర హాస్పటల్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ వైద్యులు, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కొల్లి జయ కిషన్ అన్నారు. ఎముకలలో కాల్షియం పదిలంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఎముకలు, కీళ్లు, కండరాల వ్యాధులు' పై జరిగిన ఆరోగ్య సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లి జయ కిషన్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో చాలా మందిని ఇబ్బంది పెట్టే వ్యాధి ఆస్టియో పోరోసిస్ అని, ఈ వ్యాధిలో బోన్ మినరల్ డెన్సిటీ తగ్గుతుందని, దీంతో చిన్న దెబ్బలకే ఎముకలు విరిగిపోతాయని అన్నారు. కొంతమందికి వెన్నుపూస, ప్రక్కటెముకలకు ఆస్టియో పోరోసిస్ రావటం వల్ల సైలెంట్‌గా ఫ్రాక్చర్లు అవుతాయన్నారు. నడుం నొప్పి అనిపించటం.. నరాలు మొద్దు బారటం.. కండరాలు క్షీణించటం లాంటి బాధలు ఎక్కువగా వస్తుంటాయని, ఈ వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కంటే రాకుండా జాగ్రత్త పడటం ముఖ్యమన్నారు. క్యాల్షియం, విటమిన్-డి ఉండే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పొగాకు.. మద్యపానానికి దూరంగా ఉండాలని, 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఆస్టియో పోరోసిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థూల కాయం ఉన్న వాళ్లలో ఆస్టియో ఆర్థరైటిస్ ఎక్కువగా వస్తుందన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ వచ్చిన వారు ఎక్కువగా విశ్రాంతి తీసుకోవాలని, మందుల ద్వారా ప్రయోజనం లేనప్పుడు టోటల్ నీ రీప్లేస్ మెంట్ సర్జరీ చేయాల్సి ఉంటుందన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ కీళ్ళ వ్యాధి శరీరంలో రెండు వైపులా ఒకేలాగా వస్తుందని, ముఖ్యంగా చిన్న జాయింట్లు ఎక్కువగా వ్యాధిగ్రస్తం అవుతాయని తెలిపారు. బరువు తగ్గడం ద్వారా.. స్మోకింగ్ మానేయడం ద్వారా లంబో శాక్రల్ బ్యాక్ సపోర్ట్ ద్వారా చాలా వరకు డిస్క్ ప్రొలాప్స్ పెయిన్ నుండి రిలీఫ్ పొందవచ్చన్నారు. ఈ సభలో డాక్టర్ జయ కిషన్ మాంకిలోజింగ్ స్పాండిలైటిస్.. డిస్క్ ప్రొలాప్స్ గురించి ఆరోగ్యాభిలాషులందరికీ వివరించారు. డాక్టర్ జయ కిషన్ ను అవగాహన సంస్థ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీవీ సాయిరాం, డాక్టర్ ఆర్. రామ చంద్రరావు, చల్లా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు బాసటగా వైసీపీ: మాజీ మంత్రి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అన్నదాత పోరుకు వైసీపీ బాసటగా నిలుస్తుందని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జి విడదల రజని అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అన్నదాత పోరు - రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని, వారికి అండగా ఉంటుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. రైతుల పక్షాన వైసీపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, వారి హక్కుల కోసం నిలబడుతుందని ఆమె స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతలు సరి చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని కళామందిర్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, గడియార స్తంభం వద్ద రోడ్డు దెబ్బతిని సుమా రు ఏడాది కావస్తుందని, ప్రజలు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ చెప్పారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రోడ్డు దెబ్బతినడం వల్ల వాహనదారులు తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారని తెలిపారు. పలుమార్లు ఇదే ప్రాంతంలో ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఉన్నతాధికారులు దృష్టి పెట్టి వెంటనే కేబి రోడ్డులో వివిధ ప్రదేశాల్లో పడిన గుంతలు పూడ్చి ప్రజా రవాణాకి సహకరించాలని కోరారు.

సాఫ్ట్ బాల్ క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ జరిగాయి.ఈ సెలక్షన్స్ లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో గల వివిధ పాఠశాలల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 32మంది క్రీడాకారులను ఉమ్మడి గుంటూరు జిల్లా టీం కు ఎంపిక చేశారు. వారిలో బాలురు నుండి 16 మంది, బాలికల నుండి 16మందిని ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో వైజాగ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పిసి కమిటీ ఛైర్మన్ ఏడుకొండలు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా టీం కు ఎంపిక అయిన క్రీడాకారులను విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎన్.రామకృష్ణారెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి వచ్చిన 30మంది వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించండి : సీపీఐ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: రైతులకు సకాలంలో అవసరమైన మేరకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని పిడుగురాళ్ల సిపిఐ మండల శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం గ్రీవెన్స్ లో స్థానిక మండల తహశీల్దార్ జె.మధుబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ, ప్రభుత్వం మండలంలోని రైతులకు సబ్సిడీపై యూరియాను అందించలేకపోతుందని ఆరోపించారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు, పురుగుమందుల అమ్మకాలు అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

గత ఏడాది పండించిన ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కరీముల్లా, ఆలకుంట శ్రీనివాసరావు, ఫణిదం కోటేశ్వరరావు, జానపాడు సైదా తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత, అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర - కారంపూడి : రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, సకాలంలో ఎరువు అందక పంటలు వాడిపోతున్నాయని, మార్కెట్‌లో లభ్యమవుతున్న యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిన్న రైతు చేతికి బస్తా అందేలోపే, అధిక ధరలకు అవకతవకలతో విక్రయిస్తున్నారని, ధరలు తగ్గించి నియంత్రణ పెటాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పొరుగున ఉన్న రాష్ట్రాలకు యూరియా అక్రమంగా తరలింపులు జరుగుతున్నాయని, ఈ కారణంగా మార్కెట్లో కొరత పెరిగి, ధరలు పెరుగుతున్నాయని, అక్రమ రవాణాను కట్టడి చేయకపోతే యూరియా సమస్య ఎప్పటికీ పరిష్కారం కాదని ఆయన హెచ్చరించారు. రైతు భవిష్యత్తు యూరియాపైనే ఆధారపడి ఉందని, ఎరువుల కొరత కొనసాగితే పంటలు నాశనం అవ్వడం ఖాయమని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే అన్నదాతలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన కోటిరెడ్డి, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరి శ్రీను, రైతు సంఘం నాయకులు గాలం శ్రీను, సుభాని పాల్గొన్నారు.

ఫ్యూజన్‌కు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి: నడికుడి, విజయవాడ, సికింద్రాబాద్ స్టేష న్లలో ఉన్న క్యాంటిన్లకు ఢిల్లీ రైల్వే బోర్డు జాతీయ ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్లను తాజాగా జారీ చేసింది. అందులో గుంటూరు డివిజన్లోని నడికూడి రైల్వే జంక్షన్‌లో ఉన్న క్యాటరింగ్ సర్వీసు స్టాల్ కు ఇచ్చిన సర్టిఫికెట్ ను ఏజెన్సీ నిర్వాహకుడు ఫ్యూజన్‌కు సోమవారం స్టేషన్ సూపరింటెండెంట్ కుందన్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులకు మంచి ఆహారాన్ని అందజేస్తున్న ఈ క్యాంటిన్ నిర్వాహకుడు ఫ్యూజన్‌కు రైల్వే అధికారులు, కూటమి శ్రేణులు అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దాచేపల్లి: శ్రీకాకుళంలో తాజాగా జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో తంగెడలోని భవ్య డీవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీ సహా వివిధ రకాల ఆటల పోటీల్లో పలువురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. వారిలో జార్జ్, నఫీర్, కార్తీక్, వెంకటేష్, దేవకుమార్, లలిత్ విఘ్నేష్, మనోజ్ కుమార్, రామనాగశ్యామ్ తదితరులు ఉన్నారు.

వీరంతా నవంబరు నెల్లో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వెళ్ళనున్నారు. దాంతో వారందరినీ సోమవారం ప్రిన్సిపాల్ మధుసూధనరావు, భవ్య సిమెంట్స్ ఎండీ వెంకటరాజు, యూనిట్ హెడ్ బాబా ఫక్రుద్దీన్, డీవీ సౌత్ జోన్ ఏఆర్ఓ ఆనందవెల్లితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదు

విశాలాంధ్ర-గురజాల : నగర పంచాయతీ గురజాల పట్టణంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు గురజాల డీఎస్పీ జగదీష్ సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గురజాలలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, ఎటువంటి ర్యాలీలకు..ధర్నాలకు అనుమతులు లేవని, ఎక్కడైనా భారీగా జన సమీకరణ జరిగిన, డీజేలు పెట్టడం, ర్యాలీలు ధర్నాలు నిర్వహించడం వంటివి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ జగదీష్ హెచ్చరించారు.

మట్టి తవ్వకాలపై జీవీ సీరియస్

విశాలాంధ్ర-వినుకొండ: దొండపాడు గ్రామ పరిధిలో మట్టి తవ్వకాలకు సంబంధించి వచ్చిన సమాచారం పై చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా పరిగణించినట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. మీడియాలో వచ్చిన కథనాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై నివేదిక కోరడంతో స్థానిక అధికారులు కూడా హుటాహుటీన కదిలారు. ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది మట్టి తవ్వకాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులనూ అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు ఉంటాయని, ఎవరైనా ఉపేక్షించేది లేదని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నట్లు వారి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఎక్కడా ఎవరికి ఎలాంటి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని, ఒకవేళ ఎవరైనా తమ పేరో, ప్రభుత్వం పేరో చెబితే మాత్రం ఊరుకునేది లేదని ఆయన తెలిపినట్లు లేఖలో పేర్కొన్నారు. మట్టి, ఇసుక తవ్వకాలు సహా వేరే ఏ పనిలో అయినా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఎవరైనా ప్రవర్తించినా, తప్పుగా పేర్లు వాడుకున్నా తీవ్రంగా పరిగణిస్తామన్నారు. అంతేకాక ఇక పై నియోజకవర్గం వ్యాప్తంగా ఎక్కడ ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తామని, స్థానిక నాయకత్వం, శ్రేణులు కూడా అప్రమత్తంగా ఉండి, ఇలాంటి ఘటనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు.

కార్మికుల పొట్ట కొట్టొద్దు

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలో పెదగార్లపాడులోని ఒక సిమెంటు కర్మాగారం యాజమాన్యం ఇటీవల కార్మికులను విధుల నుంచి తొలగించడం పట్ల వారంతా సోమవారం రోడ్డెక్కారు. రెండేళ్ళుగా ప్యాకింగ్ ప్లాంట్‌తో పాటు లోడింగ్ విభాగంలో పని చేస్తున్న 70 మందికి పైగా స్థానిక కార్మికులను పనుల నుంచి అన్యాయంగా తీసేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వారి స్థానంలో కొత్త కాంట్రాక్టరు పేరుతో వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని వారంతా రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తహశీల్దారు గోగసాని శ్రీనివాసయాదవ్ కు వినతిపత్రం అందజేశారు. వారిలో కౌన్సిలరు షేక్ షరీఫ్, పోతుల వెంకటేశ్వర్లు, చిలుముల దుర్గారావు, దేగల అబ్రహం, ఫ్యూజన్ తో పాటు పలువురు ఉన్నారు.

గురజాలలో అన్నదాత పోరు, యూరియా కొరతపై వైసీపీ ఆందోళన

విశాలాంధ్ర-కారంపూడి: పల్నాడు జిల్లాలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విత్తనాలు వేసి పంటలు మొలకెత్తినా ఎరువుల కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఈ పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 'అన్నదాత పోరు' పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుందని మండల యువత అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, సెప్టెంబర్ 9న గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా నిరసన జరగనుందని చిలుకూరి తెలిపారు. రైతు సోదరులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్ద నాయకులు అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి బైరెడ్డి బసివిరెడ్డి, సోషల్ మీడియా జిల్లా నాయకులు జక్కిరెడ్డి నాగిరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు జాన్ పాల్ నాయక్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొంకూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, ఒప్పిచర్ల వైసీపీ నాయకులు వంకాయలపాటి పిచ్చయ్య, బూత్ కమిటీ మండల అధ్యక్షులు కోట శివ రెడ్డి, మేధావుల సంఘం మండల అధ్యక్షులు బొగ్గవరపు నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కిరణ్, యువజన విభాగం మండల కార్యదర్శి కొమెర అంకారావు, మేధావుల విభాగం ప్రధాన కార్యదర్శి ప్రభు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి స్టోరేజి ట్యాంక్‌ను పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని రక్షిత మంచినీటి స్టోరేజీ ట్యాంకును పరిశీలించారు. కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గత నెల 12న పెదకాకానిలో 18శాతం వర్షం కురవడం వలన పెదకాకాని రక్షిత మంచినీటి చెరువును ఆనుకొని ఉన్న మురుగు చెరువు, రజక చెరువు కట్టలు తెగిపోయాయి. ఆ మురుగు నీరు రక్షిత మంచినీటి స్టోరేజీ ట్యాంకులో కలవడం వలన నీరు కలుషితం అయ్యిందన్నారు. ఆ స్టోరేజీ ట్యాంక్‌లోని నీరు 13వ తేదీ నుండి గ్రామ అవసరాలకు వాడకూడదని నిర్ణయం తీసుకున్న పంచాయతీ అధికారులు గుంటూరు ఛానల్ కాలువ నుండి డైరెక్ట్‌గా గ్రామ అవసరాలకు ఫిల్టర్ చేసి

రోజు మార్చి రోజు నీటిని విడుదల చేయటం వలన గ్రామ ప్రజలకు నీటి అవసరాలు తీరకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవటం జరిగిందన్నారు. ఈ తప్పని పరిస్థితిలో ప్రజలు వారి ప్రక్కన బోర్లు ఉన్న గృహాల వద్ద బతిమిలాడుకొని నీరు తెచ్చుకోవటం.. డబ్బులు పెట్లుకుని అవసరాలు తీర్చుకోవటం జరుగుతుండటాన్ని గమనించిన పొన్నూరు సీపీఐ ఈ ప్రజా సమస్య పరిష్కారం కోసమై గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ 1న జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు త్వరితగతిన పనులు ప్రారంభించి తెగిన చెరువు కట్టలను పూడ్చి వేయడంతో పాటు రక్షిత మంచినీటి స్టోరేజీ ట్యాంకులోకి చేరిన మురుగునీరుని బయటకు పంపించుటకు కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా సీపీఐ స్వాగతిస్తూ త్వరితగతిన అధికారులు పనులు పూర్తి చేసి సక్రమంగా రక్షిత మంచినీటిని గ్రామ ప్రజలకు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్ రామిశెట్టి శ్రీనివాసరావు, కె.ప్రసాదు, సత్యనారాయణ, సాంబశివరావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి గరికపాటి : బైరాపట్నం

విశాలాంధ్ర-అమరావతి: దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వరకు అటు బ్రిటీష్ వాళ్లకి ఇటు నైజాం

నవాబ్ కి వ్యతిరేకంగా సాగిన సాంస్కృతిక రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ప్రజలు ఎదుర్కొనే ఇతివృత్తాలను ప్రజా కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమం వైపు సాంస్కృతిక కరదీపికగా నడిపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ గరికపటి రాజారావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన అమరావతిలోనే సిపిఐ కార్యాలయంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 62వ గరికపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నటనే జీవితంగా తన కుటుంబ యావత్తు కల కోసం అంకితం చేస్తూ పేద ప్రజలకు వైద్యం అందిస్తూ తాను చీకట్లో మోగుతూ సమాజానికి వెలుగు చూపించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ప్రజా కళాకారుడు సినీ రంగా ప్రపంచాన్ని ప్రజలకు అందించే దాంట్లో నాలుగు గోడల మధ్య నటించే నటులను సినీ ప్రపంచానికి అందించిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు ఆయన లేని లోటు మనం జీర్ణించుకోలేనిదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ప్రతి కళాకారుల్లో గరికపాటి హృదయస్పందన ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని, ఆయన చూపిన ఆశయ మార్గం వైపు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు అంకితభావంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు చిక్కాల ఉదయ శేఖర్, పానయ్య, మాదాసు పేతురు, ఎం ఆంజనేయులు తదితర కళాకారులు పాల్గొని గరికపాటి రాజారావు 62వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.

రైతులకు యూరియా, డీఏపీ సరఫరా చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : రైతులకు అవసరమైన మేరకు యూరియా, డీఏపీ సరఫరా చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యూరియా, డిఎపి కొరత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వరి, మిర్చి, ప్రత్తి వంటి పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. ఆ పంటల సాగు నిమిత్తం యూరియా, డిఎపి అవసరం ఉందని, ప్రభుత్వం కృత్రిమ కొరత సృష్టించి రైతులకు యూరియా, డిఎపి సరఫరా చేయకుండా రైతులను ఇబ్బంది

పెడుతుందని అన్నారు. తక్షణమే రైతులకు యూరియా, డిఎపి సరఫరా చేయాలని, లేని పక్షంలో రైతులు, రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు, కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులు యూరియా, డిఎపి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులలో అధికారులు పలుకుబడి కలవారికి కావలసిన యూరియా, డిఎపి ఇచ్చి, కౌలు, చిన్న, సన్నకారు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, అధికారులు చర్యలు తీసుకొని వీటిని సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిందాబాద్, యూరియా, డిఎపి సరఫరా చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ బి.నిర్మలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రొద్దా అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి జమ్ములమూడి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కోయా శ్రీనివాసరావు, సరికొండ తిమ్మరాజు రైతు సంక్షేమం నాయకులు మాలెంపాటి నరసింహారావు, చిట్యాల శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గరికపాటి రాజారావు వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు: నాటక రంగంలో అనేక పాత్రలు పోషించి అనేకమంది నటులను తన నటన కార్ఖానా నుండి తెలుగు వెండితెరకు పంపించిన దర్శకుడు డాక్టర్ గరికిపాటి రాజారావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద రాజారావు 62వ వర్ధంతి సభ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి సుబ్బారావు అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ రాజారావు చనిపోయి 62యేళ్లు అయినా ఆయన ఆశయాల పునాదిపై ప్రజానాట్యమండలి పనిచేస్తున్నదని, ప్రజలను చైతన్య పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాస్, అంకమయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి: తాటికొండ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కస్మూరు గ్రామంలో బారు నాగేంద్ర వారి అనుచరులు మద్యంసేవించి విచక్షణారహితంగా నాయీబ్రాహ్మణులైన ముగ్గురు ఆడవాళ్లపై ముగ్గురు మగవాళ్లపై దాడి ఆదివారం రాత్రి చేయటాన్ని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధు నిక యుగంలో కూడా సభ్య సమాజం సిగ్గుపడే విధంగా నాయీబ్రాహ్మణులపై దాడులు జరగటం హేయమైన చర్యని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై నాన్ బెల్ బుల్ కేసు నమోదు చేయాలని, ప్రధాన కారకుడు అయిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయీబ్రాహ్మణ పై ఎలాంటి దాడులు జరగకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ దాడిని ఖండించిన వారిలో నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొన్నపాటి నరేష్, రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ కరుణాకర్, గుంటూరు అర్బన్ జేఏసీ కార్యదర్శి తిరువల్లూరు హరినాథ్ బాబు తదితరులు ఉన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి(ఐఆర్) ప్రకటించాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. చిలకలూరిపేటలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లా డుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే సమావేశం ఏర్పాటు చేయా లని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించా లని, ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించి, బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మూల్యాంకన పుస్తకాలు విద్యార్థులు, ఉపాధ్యాయు లకు భారంగా మారాయని, వాటిని పునఃపరిశీ లించి, వెంటనే మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావి డెంట్ ఫండ్ ఖాతాలను ప్రారంభించాలని కోరారు. 12వ పీఆర్సీ అమలు ఆలస్యం అవుతున్నందున, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని మధ్యంతర భృతి ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సంఘ నిర్మాణం వార్షిక కౌన్సిల్ నిర్వహణ,గురించి చర్చించారు చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు వడ్లన జయప్రకాష్, నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా , ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, షేక్ మస్తాన్ వలి, ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు, ఇనకొల్లు అంకమ్మరావు, పి.సాగర్ బాబు,ఎం చిన్నవెంకటస్వామి,కుంభ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పేరుమార్పు

నేను, **షేక్ గోల్కొండ బాజీ, తండ్రి షేక్ గోల్కొండ మహమ్మద్ రసూల్ మరియు షేక్ గోల్కొండ జమీలా,** డోర్ నెం. 19-195/1, బిగ్ మసీద్ బజార్, వినుకొండ-522647, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో నివసిస్తున్నాము. నా విద్యా రికార్డులలో నా పేరు మరియు నా తల్లిదండ్రుల పేర్లు **గోల్కొండ బాజీ, గోల్కొండ రసూల్, గోల్కొండ జమీలా** అని తప్పుగా నమోదు చేయబడ్డాయి. ఇకపై వాటిని **షేక్ గోల్కొండ బాజీ, షేక్ గోల్కొండ మహమ్మద్** రసూల్, షేక్ గోల్కొండ జమీలా అని సవరించవలసిందిగా కోరుతున్నాను.

ఎస్‌కె. జి.బాజీ, సెల్: **9391591380**

CHANGE OF SURNAME

I, MYLLEPALLI SHYAMALA (Old Name), W/o. MYLLEPALLI VEERAIAH, Resident of Flat No:102, Sai Lakshmi Towers, 2/4th Line, Lakshmipuram, Guntur - 522007, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **GADDAM SHYAMALA** (New Name) W/o. **MYLLEPALLI VEERAIAH**. Hereafter my surname is known as **GADDAM SHYAMALA** (New Name) W/o. **MYLLEPALLI VEERAIAH**.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన కిలారు రామారావు గారి కుమారుడు కిలారు శ్రీనివాసరావు, **R/o.** డోర్.నెం. 17-1-40/1, విద్యాసగర్, 2/2 లైన్, గుంటూరు ది. 02.09.2025న అతన తనకు సంబంధించి దస్తావేజులు అనగా పార్టీషన్ దస్తావేజు నెం. 3269/2000(ఒరిజినల్), యస్.ఆర్.ఓ కంకిపాడు దస్తావేజును కవరులో పెట్టుకొని గుంటూరులోని మార్కెట్ దగ్గర హిందూ కాలేజిలో పనినిమిత్తం వెళుతూ ఒరిజినల్స్ కవరులో పెట్టి లోనికివెళ్ళి పని అయిపోయి వచ్చిన తరువాత చూసుకొనగా దస్తావేజుల కవరు ఎక్కడో పడిపోయింది. వెంటనే అక్కడ ఆ దగ్గరలో మరియు చుట్టుపక్కల అంత వెతికినను కనివంచలేదు చుట్టుప్రక్కల వారిని విచారించినను ఫలితము లేదు. కావున ఎవకిక్కైన దొరికిన యెడల దయచేసి ఈ దస్తావేజును ఈ చిరునామాకి అప్పగించగలరు.

కాసు వెంకటరెడ్డి (అడ్వకేట్)
డోర్. నెం.6-14-13, 14/3 అరండల్‌పేట, గుంటూరు.
Cell : 9346983822

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, సంగడిగుంట, మంత్రివారి వీధి, డోరు నెం.18-41-33రు కాపురస్తులు లేటు మారెళ్ళ వెంకటేశ్వర్లు గారి భార్య మారెళ్ళ **అంజలీదేవి** (సెల్:8328217886) అను నేను తెలియజేయునది- నా కుమారుడైన మారెళ్ళ శ్రీనివాసరావు పేరిటకు నా ద్వారా ది.05-07-2011న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం. **7925/2011** ఒరిజినల్‌ను తీసుకుని ది.27-08-2025న రేపల్లె టౌన్‌లోని నా బంధువుల ఇంటికి వెళ్లినాను. అంతట సదరు దస్తావేజు జిరాక్సు అవసరమై రేపల్లె టౌన్‌లోని ఓ ఫొటోస్టాట్ సెంటర్‌కు వెళ్లి జిరాక్సు తీయించుకుని తిరిగి రేపల్లె టౌన్‌లోని నా బంధువుల ఇంటికి వచ్చుచుండగా ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో పడిపోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, విద్యానగర్ 3/6వ లైను, సాయి నివాస్ అపార్ట్‌మెంట్, థర్డ్‌ఫ్లోర్ కాపురస్తులు కొండవీటి కోటేశ్వరరావు (సెల్:9110581455) తండ్రి: సత్యనారాయణ తెలియజేయునది. నా పేరిటకు ది.15-03-2024న మల్లవరపు చంద్రశేఖర్ గారి నుండి విక్రయ దస్తావేజు నెం.3967/2024రుగా రిజిష్టరు కాబడినది. రిజిష్టరు కాలమందు లింకు దస్తావేజులలో ఒకటైనటువంటి ద.నెం.799/1998 నకలు కాపీని మాత్రమే నాకు ఇచ్చినారు. రిజిష్టరు కాబడిన 2 నెలల తరువాత మల్లవరపు చంద్రశేఖర్ గారు ద.నెం.799/1998 ఒరిజినల్‌ను నాకు అందజేసినారు. సదరు లింకు దస్తావేజు నెం.799/1998 ఒరిజినల్‌ను ది.01-09-2025న నల్లపాడు రిజిస్ట్రారు ఆఫీసునకు వెళ్లి దగ్గరలో ఉన్న ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సుకై వెళ్లుచుండగా పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

సకాలంలో రైతులకు యూరియా అందించాలి

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన పెదకాకాని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో సహకార సొసైటీల ద్వారా.. సచివాలయాల్లో గల రైతు భరోసా కేంద్రాలలో నిర్వహిస్తున్న యూరియా అమ్మకాల పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వచ్చిన ఎరువులను కొంతమంది దళారులు ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లి సొమ్ము చేసుకుంటున్నట్టుగా విమర్శించారు. రైతులకు కావాల్సిన అన్ని యూరియా కట్టలు అందక అరకొరగా మాత్రమే అందుతుండటంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. మండలంలో సహకార సొసైటీలు ద్వారా సహకార రెవెన్యూ వ్యవసాయ శాఖల అధికారులు సిబ్బంది దగ్గరుండి యూరియా అమ్మ కాలను నిర్వహిస్తున్నారన్నారు రైతులు ఒక యూరియా కట్ట కోసం పగలంతా క్యూ లైన్‌లో నిరీక్షించవలసిన పరిస్థితులు నెలకొంటున్నాయని, రోజంతా క్యూ లైన్‌లో నుంచున్నా కొందరి రైతులకు ఆ ఒక కట్ట కూడా రావటం లేదన్నారు. దీంతో రైతులు నిరాశతో ఇంటికి వెళుతూన్నారన్నారు. పెదకాకాని మండలంలో పదివేల ఎకరాలు వరి, 2వేల ఎకరాలు మిర్చి, 600 ఎకరాలు కూరగాయలు, 150 ఎకరాల్లో పంటలు సాగు అవుతూ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రంలో తగినంత ఎరువులను సమకూర్చుకొని రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, ప్రసాదు, విజయలక్ష్మి, గోపి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి ప్రమాద బీమా బాండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి: ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులతో ఇన్సూరెన్స్ పాలసీ ఏర్పాటు చేసిన సందర్భంగా సోమవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో మంత్రి నాదెండ్ల మనోహర్ పారిశుద్ధ్య సిబ్బందికి ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ప్రమాద బీమా పాలసీల ద్వారా కార్మికులకు, వారి కుటుంబాలకు, ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి నాదెండ్ల తెలిపారు.

పాఠశాలల్లో స్మార్ట్ టాయిలెట్లు ప్రారంభం

తెనాలిలోని మున్సిపల్ హైస్కూళ్లలో రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన స్మార్ట్ టాయిలెట్లను మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. గర్ల్స్ హైస్కూల్ కొత్తపేట, కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ చెంచుపేట, తోటకూర సుబ్బారావు హైస్కూలు గంగానమ్మపేట ఈ మూడు హైస్కూల్స్ నందు వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులతో కలసి స్మార్ట్ టాయిలెట్లను ప్రారంభించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కేకోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం ఎస్టీయూ చిలకలూరిపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలు సందర్శించి సంఘం సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు సంక్షేమం, పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తూ పేద విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షించే సంఘం ఎస్టీయూ అని వివరించారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలలో తక్షణం రెండు ప్రకటించాలని కోరారు. గత నెలలో విద్యార్థులకు నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ మూల్యాంకన విధానంలో లోపాలను సరిచేయాలని, ఈ విధానం వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని ఉపాధ్యాయులు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సమస్యలు వెంటనే పరిష్కారాన్నించాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలపై దృష్టి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట మండల శాఖ అధ్యక్షులు బొంతా రవి, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్వలి, సీనియర్ నాయకులు అజ్మీర్ అలీ ఖాన్. వడితే రమణ నాయక్ మండలంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన

విశాలాంధ్ర-పొన్నూరు: మునిపల్లె గ్రామంలోని సహకార పరపతి సంఘం వద్ద యూరియా ఉన్న ఇవ్వలేదని రైతులు ఆందోళన చేశారు. సోమవారం సొసైటీ సిబ్బంది యూరియా రైతులకు ఇవ్వకుండా తాళాలు వేసుకొని వెళ్లిపోయారని రైతులు ఆందోళనకు దిగారు. సవాలక్ష కారణాలు చెప్పి యూరియాను రైతులకు అందించడం లేదని వారు ఆరోపించారు. పదుల సంఖ్యలో రైతులు ఉదయం నుంచి ఎదురు చూస్తున్నా సిబ్బంది నిర్లక్ష్యం చేయటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూరియా కొరతను నివారించాలి : సీపీఐ

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్రంలో యూరియా కొరతను నివారించా లని సీపీఐ శ్రేణులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద వారంతా ఆందోళన చేశారు. అక్రమ రవాణాతో పాటు బ్లాక్ మార్కెట్‌ను కూడా అరికట్టాలన్నారు. అధిక ధరలను అదుపు చేయాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్ర యించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం తహశీల్దారు గోగసాని శ్రీనివాస యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మండపాటి రమణారెడ్డి, మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, నేతలు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, ఎల్ల భాస్కర్, మురికిపూడి సర్వయ్య, కోళ్ళూరి నరసింహారావు, షేక్ హుస్సేన్, రామయ్య, ఆనంద్ కుమార్, మీసాల రాజశేఖర్, లంకా శాంతితో పాటు పలువురు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో వైఫల్యం : సీపీఐ

విశాలాంధ్ర-తుళ్లూరు: కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిణీలో పూర్తిగా వైఫల్యం చెందినందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆరోపించారు. రైతు సంఘం, సిపిఐ పిలుపు మేరకు శనివారం తుళ్లూరు మండల ఎంపీడీవో శిల్పకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కాబోతూ ఈశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అందాల్సిన యూరియాను కొందరు దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్రం ఆదేశాల ప్రకారం రసాయన ఎరువులు, పురుగుమందులు సరఫరా జరగాల్సింది పోయి కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోచుకుంటున్నారు. దీంతో రైతులు భారీ ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. పంటలకు సరైన దిగుబడి రాక, కనీస ధర కూడా ఇవ్వకపోవడంతో రైతు ద్వంద్వ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని యూరియా, ఇతర ఎరువులను సకాలంలో సక్రమంగా రైతులకు అందజేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవుని దయ, గుర్రం కొండ సత్యానందం, బెజవాడ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ఎస్సీ మహిళా వసతిగృహం ఏర్పాటు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణికి సమర్పించారు. అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఎస్సీ మహిళా వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడ్డ తరువాత అనేకమంది విద్యార్థినులు దూర ప్రాంతాల నుంచి అనకాపల్లికి వచ్చి చదువుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం అక్కడ ఒకే ఒక్క బీసీ మహిళ వసతిగృహం ఉండగా, 100మంది విద్యార్థులు ఉండాల్సి ఉంటే ఆ వసతిగృహంలో దాదాపు 200 మంది విద్యార్థులు కుక్కిలి కుక్కిలి గదులలో చదువుకుంటున్నారని, వసతి లేక చాలా మంది తిరిగి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులను పలుమార్లు కోరినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి కొత్త ఎస్సీ మహిళా వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి, రాష్ట్ర సమితి సభ్యులు బన్నీ, అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :

పెనమలూరు, కంకిపాడు, మచిలీపట్నం టౌన్, పెడన రూరల్, నాగాయలంక, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, ఉయ్యూరు, పామర్రు, మోపిదేవి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం

ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

విశాలాంధ్ర మాజీ విలేకరి అబ్దుల్ సలాం మృతి

విశాలాంధ్ర-వినుకొండ: సీనియర్ జర్నలిస్టు, విశాలాంధ్ర మాజీ విలేఖరి పి.అబ్దుల్ సలాం (67) ఆదివారం రాత్రి మృతి చెందారు. సలాం కొన్ని మాసాలుగా అనారోగ్యంతో బాధపడుతూ వినుకొండలోని ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సలాం గతంలో వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం విశాలాంధ్ర విలేఖరిగా పనిచేశారు. ఆయన పని చేసిన కాలంలో బొల్లాపల్లి మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ గిరిజనులు, సుగాలీలు సమస్యలను తెలుసుకుంటూ. ఆ సమస్యలను అధికారుల, ప్రజా ప్రతిని ధుల దృష్టికి తీసుకువెళుతూ, ఆ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం వినుకొండ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. సలాం మృత దేహాన్ని సోమవారం విశాలాంధ్ర విలేకరులతోపాటు పలు పత్రికా ప్రతినిధులు, ఎల క్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సందర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం

ప్రముఖుల నివాళి

చేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సలాం మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ సలాం మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీపీఐ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది పిజె లూకా తదితరులు సలాం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

10 నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపికలు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణా, ఎన్ టి ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ సంయుక్త ఆధ్వర్యం లో జిల్లా స్కూల్ గేమ్స్ జట్ల ఎంపికలు 10 నుంచి ప్రారంభం కానున్నాయని ఎన్ టి ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఎల్.దుర్గారావు,టి. శ్రీలత తెలిపారు. 10 వ తేదీన జూడో, సెపక్ తక్ర అండర్ 14,17 బాల బాలికలు, జిల్లా జట్ల ఎంపికలు పటమట కె బి సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తుమన్నారు.అదేవిధంగా 11 వ తేదీ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ అండర్ 14,17 బాల బాలికలు జిల్లా జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం లో జరుగుతాయన్నారు. పాల్గొనే పాఠశాల క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు.

కిటకిటలాడిన దేవాలయాలు

విశాలాంధ్ర-కూచిపూడి : భాద్రపద శుద్ధ పౌర్ణమి ఆదివారం(7 వ తే దేవీ) రాత్రి 9. 57 నిమిషాల నుంచి సోమవారం(8వతేదీ) వేకువజామున1.26

నిమిషాలకిముగియటంతో దీనిని పురస్కరించుకుని సోమవారం ఉదయం దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి. గతంలో ఎప్పుడు లేనంత మాదిరిగా మూడు గంటల 29 నిమిషాల పాటు కొనసాగిన ఈ గ్రహణం సందర్భంగా పలువురు వారికి అనుకూలమైన రీతిలో దానధర్మాలు నిర్వహించారు. కూచిపూడి శ్రీ బాలా త్రిపుర సుందరయ్య సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కూచిపూడి నుంచి కాక పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించుకొన్నారు. ఉదయం 9 గంటలకు దేవాలయంతెరవగా మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తులతోసందడిగానే కొనసాగింది. అలాగే కూచిపూడి ఏకాంబరేశ్వర స్వామి దేవాలయం, పెదపూడి, మొవ్వ, కోసూరు,కాజ, మొవ్వపాలెం, గూడపాడు, అయ్యంకి, చినముత్తేవి, నిడుమోలు శివాలయాలతో పాటు మండలంలోని వైష్ణవాలయాలు కూడా భక్తులతో సందడిగామారాయి.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్రదానాలు జరిగాయి. చల్లపల్లికి చెందిన ప్రముకులు వక్కలగడ్డ రాధాకృష్ణ, ఉప్పల మురళీమోహన్ లు సోమవారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న వాసవీక్లబ్ ప్రతినిధులు అన్నవరపు లక్ష్మి, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావులు మృతుల కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు పెద్దమనసుతో అంగీకరించారు. ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ మహేష్ చల్లపల్లి వచ్చి మృ తిచెందిన ఇరువురి నేత్రాల నుంచీ కార్నియాలు సేకరించారు. వాసవీక్లబ్ ప్రతినిధులు తమ్మన సతీష్కుమార్, మాజేటి పాండురంగారావులు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజుల పాటి కళ్యాణి, శివప్రసాద్, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఘనంగా గరికపాటి 62వ వర్ధంతి



విశాలాంధ్ర-గుడివాడ : ఎందరో రంగ స్థల సినీ కళా కారులను ఆంధ్ర దేశానికి అందించిన ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డా॥ గరికపాటి రాజారావు ధన్యజీవి అని పలువురు వక్తలు నివాళులు అర్పించారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో డాక్టర్ గరికపాటి రాజారావు 62వ వర్ధంతి సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర అధ్యక్షత వహించారు. తోలుత డాక్టర్ రాజారావు చిత్రపటానికి సాహితీ స్రవంతి కోశాధికారి యలమర్తి కోటేశ్వరరావు పూలమాలవేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అవిరినేని వెంకటేశ్వరరావు, వల్లభాపురపు కృష్ణకిషోర్ ఆర్.సి.పి.రెడ్డి, ఐద్వా నాయకురాలు పి.రజిని, గానుగల త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అపోహలు పోవాలి

ముగిసిన నేత్రదాన పక్షోత్సవాలు
వివిధపోటీల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-విజయవాడ: నేత్రదాన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రముఖ పరిశ్రామిక వేత్త పూర్వ, లయన్స్ గవర్నర్ డాక్టర్ పుట్టగుంట సతీష్ పిలుపునిచ్చారు. స్వేచ్ఛగోరా ఐ బ్యాంక్ నిర్వహించిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభ సోమవారం నాస్తిక కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి.సమరం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టగుంట సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణిస్తే అతని నేత్రాలను దానం చేయటం వల్లమరో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగు వస్తుందని, నేత్రదానం గురించి అపోహలు విడనాడి వాటిని దానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. గౌరవ అతిథిగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ ఈ .చిట్టిబాబు మాట్లాడుతూ అమూల్యమైన నేత్రాలను బుగ్గిపాలు, మట్టి పాలు చేయొద్దని మరణించిన నేత్రాలతో మరో ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించే అవకాశం జారవిడుచుకోవద్దని అన్నారు.డాక్టర్ జి సమరం మాట్లాడుతూ నేత్రదానంపై స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.నేత్రదానంపై స్వేచ్ఛ గిరా ఐ బ్యాంక్ విస్తృతంగా ప్రచారం చేస్తుందని ప్రతి ఏటా పక్షోత్సవాలు నిర్వహిస్తుందని తెలిపారు.పక్షోత్సవాల ముగింపు సభలో నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు అతిధుల చేతి మీదగా చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.

పామర్తి సుబ్బారావు 103వ జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : నిద్రపోతూ కనేది కల, కళ్ళతో అభినయించేది కళ అటువంటి కళారంగం ద్వారా దేశసేవ ప్రధానంగా జాతీయ ఉద్యమాలకు తోడ్పడి, ఎంతో మందికి కళారంగంలో జీవితాన్ని ప్రసాదించిన మహానుభావుడు పామర్తి సుబ్బారావు అని ప్రభాకర నాట్యమండలి కార్యదర్శి మట్టా రాజా, ప్రముఖ రేడియో అర్టిస్టు మాడుగుల రామకృష్ణలు అన్నారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో ప్రభాకర నాట్యమండలి అధ్వర్యంలో పామర్తి సుబ్బారావు 103వ జయంతి వేడుకలు నిర్వహించి అయన విగ్రహానికి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల, తదితరులు పాల్గొన్నారు.

మరియ తల్లి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో తిరుకుటుంబ దేవాలయంలో ఘనంగా మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు జరిగాయి. కొండపావులూరు విచారణ కర్తలు ఫాదర్ తోకల సురేష్ ఆగస్టు 30వ తారీఖున మరియ తల్లి జెండాను ఆవిష్కరించి తొమ్మిది రోజుల పాటు నవదిన ప్రార్థనలను దివ్యవలి పూజలు సమర్పించారు. సోమవారం రోజున మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు విచారణ కర్తలు ఫాదర్ తోకల సురేష్, సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దివ్యబలి పూజ సమర్పించడానికి ముఖ్య అతిథిగా చిల్లకల్లు ఫాదర్:కూరపాటి బాలయేసు పాల్గొన్నారు. తీరు కుటుంబ దేవాలయంలో బాల యేసు ఫాదర్, రత్న కిషోర్ ఫాదర్, సురేష్ ఫాదర్ దివ్యబలి పూజ సమర్పించారు దివ్యబలి పూజలో మరియమ్మ తల్లి పడిన కష్టాలను,వేదనలను చిక్కవరం సంఘస్తులకు క్రైస్తవ విశ్వాసులకు వివరించిన బాలయేసు ఫాదర్ దివ్యబలి పూజ అనంతరం తిరుకుటుంబ దేవాలయంలో కేక్ కట్ చేసి మరియమ్మ తల్లికి శు భాకాంక్షలు ఫాదర్స్, మరియదళ సభ్యులు తెలిపారు. తరువాత ఫాదర్స్ కి మరియదళ సభ్యులు, సంఘ పెద్దలు, డాన్ బాస్కో యూత్ సభ్యులు సన్మానం చేశారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.చిక్కవరం పురవీధులలో టపాసులు కాల్చుతూ అంగరంగ వైభవంగా మరియమ్మ తల్లి తేరు ప్రదక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, డాన్ బాస్కో యూత్ సభ్యులు, చిక్కవరం క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షాలా స్త్రీ శక్తి !

విశాలాంధ్ర-వీరులపాడు: రాష్ట్రంలోని మహిళలందరూ శ్రీ శక్తి పథకంతో లబ్ధి పొందుతూ సంతోషంగా ఉంటే, వీరులపాడు మండల మహిళలకు మాత్రం నిరాశే ఎదురవుతుంది. ఎందుకనగా ఈ మండలం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ అధికారుల అంతర్రాష్ట్ర సర్వీసుల ఒప్పందం ప్రకారం దామాషా పద్ధతిలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బస్సు సర్వీసులు నడుపుతూ ఉంటారు. దీనిలో భాగంగా జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న కంచికచర్ల నుండి వీరులపాడు మండల పరిధిలోని గ్రామాల నుండి మధిర వెళ్లే అధిక సర్వీసు బస్సులు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖకు సంబంధించినవే ఉన్నాయి. అంతేకాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖకు సంబంధించిన తిరువూరు, బనిగండ్లపాడు, జమలాపురం తదితర సర్వీసులు మొదట ఆంధ్ర ప్రాంతం నుండి ప్రయాణం చేసి మరికొంత భాగం తెలంగాణ రాష్ట్రంలో గుండా ప్రయాణించి మరలా తిరిగి ఆంధ్ర ప్రాంతంలోనికి ప్రవేశిస్తాయి. దీనిని సాకుగా చూపి ఇవి అంతర్జాతీయ సర్వీస్ బస్సులు గా పేర్కొంటూ వీరులపాడు మండల ప్రజలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం కుదరదని రవాణా శాఖ అధికారులు తెలుపుతున్నారు. దీంతో మండల ప్రజలు స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రయాణించడానికి అవకాశం లేకుండా పోతుందని వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వీసులు మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లుగా ,తమకు కూడా ఆంధ్ర ప్రాంతంలో ప్రయాణం చేసిన దూరానికి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూత వేటు దూరంలో ఉన్న తమకే ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతుంటే మిగతా ప్రాంతాల వారి పరిస్థితి ఏంటని ఈ ప్రాంత మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఉన్న అధికారులు దృష్టి సారించి ఈ ప్రాంత ప్రజలకు కూడా స్త్రీ శక్తి పథకం ద్వారా లబ్ధి పొందేటట్లు చూడాలని మహిళలు కోరుకుంటున్నారు.

ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర -విజయవాడ: విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రశ్నార్థకం కానుందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసి కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిర్మూలించేందుకు చేపట్టిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, ప్లాస్టిక్ స్పూన్లు, ప్లాస్టిక్ ట్రేలు, ఆహ్వాన కార్డులు, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న ప్లాస్టిక్, పివిసి బ్యానర్లు వంటి వాటి పై ఉన్న నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను ఆదేశించారు. . కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ నిపుణులకు ఉత్తమ ఉపాధి అవకాశాలు: శ్రీనివాసబాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన విజ్ఞాన్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు మాట్లాడుతూ ఫార్మసి నిపుణులకు మన దేశంలోనూ..ఇతర దేశాలలోనూ ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్ధులను వివిధ కళాశాలలో జరిగే సెమినార్స్, హెకథాన్, ఇన్నోవేషన్ సమావేశాలకు పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు తమ గమ్యాన్ని నిర్ణయించుకుని దానిని సాధించటానికి కృషి చేయాలని సూచించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ గుంటూరులోని హిందూ సాంస్కృతిక కళాశాలను 1935లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంబించారని, అటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్ర, ఆంధ్ర యూనివర్శిటీ, కలకత్తా యూనివర్శిటీ, మైసూర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్‌గా విధులను నిర్వహించి ఆ తరువాత వైస్ ప్రెసిడెంట్‌గానూ..ప్రెసిడెంట్‌గా తమ విధులను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన అధ్యాపకులు డాక్టర్ జె.శివజ్యోతి, డాక్టర్ పి.మౌనిక, డాక్టర్ వి.మౌనికలను కళాశాల యాజమాన్యం శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎ.రాజేష్, జి.సదాశివరావులను ఉత్తమ ఉపాధ్యాయులకుగా గుర్తించి శాలువా, మెమొంటోతో సత్కరించారు. కశాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి నాగభూషణం, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, సీహెచ్.ప్రసాదరావు, డాక్టర్ జవహర్‌బాబు, జి.ఇందిరా ప్రియదర్శిని, జి.పూర్ణిమ పాల్గొన్నారు.

కొల్లి లక్ష్మయ్య చౌదరికి ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో సోమవారం రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ కన్వీనర్, నవులూరు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి లక్ష్మయ్య చౌదరి సంస్మరణ కార్యక్రమం జరిగింది. టీడీపీతో పాటు, వివిధ పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై కొల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ రావూరి రమేష్ బాబు, టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, అన్నే చంద్రశేఖర్, మన్నెం రమేష్ బాబు, అనిత, బెల్లంకొండ నరసింహారావు, పాతర్ల రమేష్, గోవాడ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేయడం, ఎదురు కేసులు పెట్టడమే వైసీపీ పని: టీడీపీ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గం శావల్యపురం కేంద్రంగా కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణా మాలపై సోమవారం టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నేతలు కీలక వివరాలు వెల్లడించారు. టిడిపి వారిపై దాడి చేయడం, ఎదురు కేసులు పెట్టడమే వైకాపా నేతలకు పనిగా మారిందని, నిమజ్జనం రోజు కావాలని గొడవ చేసింది, తలలు పగలగొట్టింది, పోలీసులపై దాడి చేసింది కాక, గుండెపోటు మరణాన్ని కూడా రాజకీయం చేయడం వారికే చెల్లిందని మండిపడ్డారు. శావల్యాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, కారుమంచి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ యర్రమాసు కోటేశ్వరరావుతో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా జీడీసీసీబీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ.. వినుకొండ నియోజకవర్గం ప్రజలంతా వాస్తవాలు తెలుసుకో వాలని విజ్ఞప్తి చేశారు. కారుమంచిలో జరిగింది కప్పిపుచ్చుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు రకరకాల కథనాలు అల్లుతున్నాడని మండి పడ్డారు. 2వ తేదీన ఇదే పోలీసుల సమక్షంలో వైకాపా వర్గం వారి నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని, కానీ 4వ తేదీన తెలుగుదేశం వారి కార్య క్రమంలో ఘర్షణ జరగడం వెనక ఎవరున్నారో అందరికీ అర్థం అవుతుందన్నారు. కావాలని వైకాపా వర్గానికి చెందిన వారు మద్యం సేవించి కావాలని గొడవ చేశారు. సురేష్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త తల పగల గొట్టారని తెలిపారు. ఆ పనిచేసిన వారిని పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపైనా కారం, రోకళ్లతో దాడి చేశారని, అనంతరమే పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు పెట్టారని అన్నారు. ఆ క్రమంలో కొందరు తెలుగుదేశం వారిపైనా కేసులు నమోదయ్యాయని అయినా చట్టాన్ని గౌరవించి ప్రశాంతంగా ఉన్నామన్నారు. కానీ బొల్లా కావాలని దీనికి రాజకీయ రంగు పులుముతున్నారని మండిపడ్డారు. పైగా 4వ తేదీన ఇదంతా జరిగితే 7వ తేదీన అనారోగ్యంతో ఒకరు చనిపోతే అది కూడా తెలుగుదేశం పని ఎలా అంటారని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి గుండె చికిత్స తీసుకుంటున్న విషయం కూడా అందరికీ తెలుసన్నారు. ఇదే కారుమంచిలో బొల్లా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ బొమ్మ విషయంలో గొడవ జరిగితే తెలుగుదేశం పార్టీ వారిని దారుణంగా కొట్టారని, తిరిగి బాధితులపైనే 307 కేసులు పెట్టి 15రోజులు జైల్లో ఉంచిన దుర్మార్గాలు చూశామన్నారు. నాడు దాడుల్లో తలలు పగిలినా, కళ్లు పోయినా తాము ఎప్పుడూ ప్రతీకారానికి పోలేదని గుర్తు చేశారు. చివరకు నాడు ఘటనపై పోలీసులు సీసీ కెమెరాలు చూసి నలుగుర్ని అరెస్ట్ చేస్తే బొల్లా వారిని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తీసుకుని వచ్చి కారులో ఊరిలో వదిలి పెట్టారని..... అది ఆరోజుల్లో ఉన్న శాంతిభద్రతల పరిస్థితి అన్నారు. కానీ ఇప్పుడు అభివృద్ధి గురించి తప్ప వేరే ఆలోచన లేకున్నా బొల్లా బురద జల్లాలని చూడడం దుర్మార్గమన్నారు. ఎక్కడ ఏం జరిగినా చివరకు భార్యాభర్తలు, అన్నదమ్ముల మధ్య గొడవ జరిగినా తెలుగుదేశం పార్టీ మీదనే వేస్తారు. పొలాల పంచాయితీలు, మద్యం మత్తులో గొడవలు ఇలా ఏం జరిగినా లోకేష్, రెడ్‌బుక్ రాజ్యాంగం అంటే ఎలా? అని చురకలు వేశారు. కారుమంచి టీడీపీ సీనియర్ నాయ కులు ఎర్రమాసు కోటేశ్వరరావు మాట్లా డుతూ. ఇక్కడ ఏ గొడవ జరిగింది అని సృష్టించ ́డం కాకపోతే ఇక్కడేం జరగలేదన్నారు. నిమజ్జనం సందర్భంగా పెద్దలంతా దగ్గరే ఉండి ఎక్కడ గొడ వలు లేకుండా కుర్రాళ్లను పంపించడం జరిగింద ́న్నారు. ప్రశాంతంగా సాగుతున్న నిమజ్జన యాత్ర లో వైకాపా వాళ్లు తాగి వచ్చి గొడవ చేశారని, కావాలని కొట్టారు. సురేష్ తల పగలగొట్టారని తెలిపారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. శావ ల్యాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివ రావు మాట్లాడుతూ. వైకాపా అధికారం లో ఉన్న ప్పుడు ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడు తెలుగు దేశం వారిని పోలీస్ స్టేషన్ మెట్లు కూడా తొక్కని వ్వలేదని, ఏకపక్షంగా కేసులు పెట్టారని కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ గద్దె మస్తానురావు, సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, కారుమంచి పార్టీ అధ్యక్షులు ముప్పా గిరి ప్రసాద్, పాల్గొన్నారు.

రైతులకు 500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా...

విశాలాంధ్ర-తుళ్లూరు : రైతులకు ఇప్పటివరకు 500 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి పి సంధ్యారాణి చెప్పారు.మండలంలో పత్తి 1400 హెక్టార్లు,వరి 80 హెక్టార్లలో సాగవుతోందని, రైతులకు పంటలలో వినియోగానికి 750మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 500 టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు.సోమవారం పెదపరిమిలో 'యూరియా మీ చెంతకు'కార్యక్రమం

జరిగింది.కార్యక్రమంలో యూరియా మానిటరింగ్ సభ్యులు,తహశీల్దార్ హరిబాబు, సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. యూరియా ను ప్రైవేట్ డీలర్లు,రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేయడం జరుగుతోందని ఎవో చెప్పారు. క్రియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరం మేరకు యూరియాను ఆర్ ఎస్ కె ద్వారా తెప్పిస్తామని,వదంతులు నమ్మవద్దన్నారు. అనంతరం గ్రామంలోని మన గ్రోమోర్ కేంద్రంలోని యూరియా, ఇతర ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో రైతులు నూతలపాటి రామారావు,పుట్టి రామచంద్రరావు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే ధ్యేయంగా కృషి జరగాలి: జనచైతన్య వేదిక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచంలో అత్యధిక నిరక్షరాస్యులు గల దేశంగా భారత్ కొనసాగుతూ మానవ వనరుల అభివృద్ధిలో 130వ స్థానంలో ఉందని వక్తలు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచంలో ఉన్న ప్రతి ముగ్గురు నిరక్షరాస్యులలో ఒకరు భారత్‌లో ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ అక్షరాస్య తలో దేశంలోనే అట్టడుగున 36వ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్షరాస్యత పెంపుదలను ప్రాధాన్యత అంశంగా గుర్తించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకై ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. జనచైతన్య వేదిక నిర్వహించిన 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సభలో పేర్కొన్నారు. సోమవారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ నిర్వహించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సభకు జనచైతన్య వేదిక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్‌లో 1990వ దశాబ్దంలో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమానికి శ్రీకారం చుట్టిన వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ 1881లో భారతదేశంలో అక్షరాస్యత 4.32 శాతం ఉండగా, నేడు 81 శాతానికి పెరిగిందన్నారు. మరోవైపు ప్రపంచంలో అత్యధిక నిరక్షరాశ్యులు ఉన్న దేశంగా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో దేశంలో అట్టడుగున

ఉండటమే కాకుండా ప్రాంతీయ అసమానతలు గణనీయంగా కొనసాగుతున్నాయని, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలలో అక్షరాస్యత మరింత తక్కువగా ఉందని, మరోవైపు గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలు అధిక శాతం అక్షరాస్యత కలిగి ఉన్నాయని తెలిపారు. 98 శాతం అక్షరాస్యతతో కేరళ అగ్రభాగాన ఉండటం వలన శిశు మరణాలు రేటు తక్కువగా ఉండటం, సగటు జీవిత కాలం ఎక్కువగా ఉండటం, పురుషుల కంటే స్త్రీల సంఖ్య అధికంగా ఉండటం, జనాభా పెరుగుదల రేటు అతి తక్కువగా ఉందన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 2023-2024 పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ 72.6 శాతం అక్షరాస్యతతో దేశంలో 36వ స్థానంలో ఉందని, మహిళ అక్షరాస్యత 66 శాతంగానే ఉందని తెలిపారు. 1990 దశాబ్దంలో నేషనల్ లిటరసీ మిషన్ సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం ప్రజా ఉద్యమంగా జరిగి, 1991-2001 మధ్య దశాబ్ద కాలంలో 17 శాతం అక్షరాస్యత పెరిగిందని తెలిపారు. మహిళల్లో చైతన్యం పెరిగి మద్య నిషేధ ఉద్యమం బలోపేతమై సంపూర్ణ మద్య నిషేధానికి దోవ తీసిందన్నారు. పేద మహిళలు పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టడంతో డ్వాక్రా గ్రూపులు ఏర్పడ్డాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బుల్లెట్ ట్రైన్స్, సీ ప్లేన్ల లాంటి భారీ ప్రణాళికలకు బదులు ప్రాధాన్యత అంశాలుగా అక్షరాస్యత, పారిశుద్ధ్యం, రక్షిత మంచినీరు లాంటి వాటిపై దృష్టి సాధించాలని కోరారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఏ.ఆర్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1990వ దశాబ్దంలో జరిగిన విధంగా సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు విద్యాధికులను, ఉపాధ్యా యులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని కోరారు.

కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు కన్నా మాస్టర్ మాట్లాడుతూ 10వ తరగతి ఆపైన చదువుతున్న విద్యార్థులతో చదువురాని నిరక్షరాస్యులకు అక్షర కేంద్రాలను ఏర్పాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన భారీ స్థాయిలో కృషి చేస్తేనే అక్షరాస్యతలో అట్టడుగున ఆంధ్ర అనే అవమానకర పరిస్థితుల నుండి బయట పడగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, మానవత కార్యదర్శి కె. సతీష్, ప్రముఖ సైకాలజిస్ట్ అడపా వేణు గోపాలరావు, ఆవాజ్ నేత చిస్టీ తదితరులు పాల్గొన్నారు.